THE ANDHRA PATRIKA-MADRAS.

మద్రాసు సమస్య తేలనిదే రాష్ట్రం రాదు- శ్రీ సాంబమూర్తి

—2 వ పేజీ

ఆంధ్రపత్రిక

బొంబాయి టెస్టులో పాకిస్తాన్ జట్టుపై భారతజట్టు అఖండ విజయం

—3 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39 సంచిక 225 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO సోమవారం 17-11-1952 వెల 1 అణా హాఫ్ 0.1-2.

ఆంధ్రరాష్ట్రనిర్మాణసమస్యపై ఏకీభావసాధనకు నాయకులకృషి

'పన్నులభారాన్ని ఇక ధనికులే ఎక్కువగా భరించాలి'

అఖిలశక్తి వాడకందార్ల వార్షికసభలో ముఖ్యమంత్రి రాజాజీ ఉద్బోధ

మదరాసు, నవంబరు 16 ముఖ్యమంత్రి శ్రీసి రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం రాజాజీహాలులో మదరాసు రాష్ట్ర అఖిలవాడకందార్ల సంఘ వార్షికమహాసభ ప్రారంభిస్తూ ప్రభుత్వంవారు పేదలమీద యేకపన్ను వేయలేనందున ధనికులే పన్నుభారం ఎక్కువగా భరించి ప్రభుత్వానికి సహాయపడాలని విన్నవించారు

పరిశ్రమల అభివృద్ధికి విద్యుచ్ఛక్తి విశేషంగా సహాయకారిగా నున్నప్పటికీ పరిశ్రమల నిర్వహణలో అవిరికి ఇంకా ప్రాముఖ్యం ఉంటూ వేరుండనివి అనేక కార్యాలకు విశేషంగా అవిరిని ఉపయోగించి ఖర్చుతగ్గించాలని ముఖ్యమంత్రిగారు కోరారు

సంఘాధ్యక్షుడు ఎ ఎం క్యాంబెల్ గారు ముఖ్యమంత్రికి, పరిశ్రమల మంత్రికి తదితరులకు స్వాగతమొసగుచూ దేశంలో అవిరివాడకం హెచ్చించి పరిశ్రమ వినియోగించుకొనే పక్షంలో పాలుకు 50 లక్షల రూపాయల వంటచెరుకు వృథాచేయకుండా ఆదా చేయవచ్చునన్నారు వేలకొలది చిన్న బాయిలర్లు సరియైన టెక్నికల్ జ్ఞానము లేక నిర్వహింపబడుచున్నందున వృథాగా యీ వ్యయమగుచున్నదని ఆయన చెప్పారు దక్షిణార్కాడులో లిగ్నైటుగలు వృద్ధికి తీసుకొనిగల్గితే పరిశ్రమలు విశేషంగా వృద్ధికి తేవటానికి వీలౌతుందని కూడా ఆయనగారు అన్నారు శ్రీసి సుబ్బయ్యశెట్టిగారు 1951-52 సం॥ సంఘ నివేదికను చదివారు

బోగు సవ్వయి

శ్రీరాజగోపాలాచారిగారు మా వేశిమును ప్రారంభించియిల్లా చెప్పారు మీరు దేశానికి అనుగుణమైన పనిని చేస్తున్నారు మీరు బోగ్గు పొదుపుమైనంత వరకు తక్కువ ఉపయోగించుకొని ఆదా చూపించాలి టెక్నికల్ విషయాలలో మీ సంఘానికి ప్రభుత్వం యే రీతిగా సహాయపడాలో మీ విజ్ఞాపనలను పరిశీలించి ఆలోచిస్తాను దక్షిణార్కాడు లోలిగ్నైటు పంపదను వృద్ధి చేయటానికి మార్గాలను ప్రభుత్వం ఆలోచిస్తోంది ఆ ప్రయత్నం ఫలమైతే పరిశ్రమలకు సహాయం కలుగుతుంది బాయిలర్లకు కావలసిన కంట్రోలు వస్తువులు పంపకంగూర్చి సంఘమువారు చేసిన సిఫార్సులను ఆలోచించి సాధ్యమైనంతవరకు సహాయం చేస్తాం ప్రభుత్వం ఆర్థికపద్ధతి బాగాలేగు. ప్రభుత్వం ఒకవైపు స్థానిక సంస్థలు ఒకవైపు పన్నులు వేస్తగున భారం ఎక్కువ అవుతున్నదని మీ కార్యదర్శి విన్నవించియున్నారు బాయిలర్లు ఉపయోగించేవారు ప్రభుత్వానికి గాని స్థానిక సంస్థలకుగాని పన్నులు చెల్లించే విషయం కనమవరాదు ప్రభుత్వము స్థానికసంస్థల పరిపాలన పొగవలియున్నది మీరు కలిగించేపన్నులకు ప్రతిఫలం తప్పక చేకూరుతుంది పేదలమీద ప్రభుత్వం యికపన్నులు వేయలేని స్థితిలోనున్నది ధనికులు పన్నుభారమునభరింప వలసియేయరాదు అని ముఖ్యమంత్రి రాజాజీ అన్నారు.

శ్రీ సి పి పారథిగారు ధన్యవాదాలర్పించాము

కలకత్తావద్ద దారిదోపిడి: 26 వేలు లూటీ

కలకత్తా నవంబరు 15 ఇక్కడికి నూరుమైళ్ల దూరాన, గ్రాండు ట్రంకురోడ్డులో, బర్ద్వాను జిల్లాకు చెందిన ఓండూల్ రాజీ గంతిరమవ్య పాయుధులైన దారిదోపిడి దొంగలజట్టు ఒకటి ఇవాళ ఒక మనిషిని చిందు ప్రాణంతో కాల్చివేసి 26 000 రూ॥ దోచుకొని పోయారు

ఆ మొత్తం బ్యాంకునుంచి ఒక వానాలో తెస్తుండగా రివాల్వర్లు ధరించిన ఆరుగురు యువకులు దారికడ్డుపడి కారును ఆపుజేయించి అసి డ్రైవరును అ॥ం॥ తం కాల్చివేసి మొత్తమంతా తస్కరించుకొని పోయారు.

దాదాపు గంటసేపు ప్రకాశం, సంజీవరెడ్డి గార్ల సమాలోచన

మద్రాసును ప్రత్యేకరాష్ట్రం చేయాలనే ప్రాతిపదికపై చర్చలు

మదరాసు, నవంబరు 16 ప్రజాసోషలిస్టుపక్షనాయకులు టంగుటూరి ప్రకాశం పంతులుగారు, ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు నిన్న మధ్యాహ్నం త్యాగరాయనగరంలోని 'సౌమ్యబాగ్'లో ఆంధ్రరాష్ట్రనిర్మాణానికి ఏకీభావసాధనమునుగూర్చి దాదాపు ఒకగంట సేపు సంప్రదింపులు జరిపారు

సంప్రదింపులు సామరస్య వాతావరణంలో జరిగినవనీ, మద్రాసును ప్రత్యేకరాష్ట్రం చెయ్యడమే ఈ ఏకీభావానికి ప్రాతిపదిక అనీ, వీరి సంప్రదింపులు ఇంకా కొనసాగవనీ తెలుస్తోంది

ప్రకాశంపంతులు గారు ఈ విషయమై ఏమీ చెప్పడానికి ఇష్టపడలేదు

ఈ సమావేశంగూర్చి ఏమీ చెప్పడానికి సంజీవరెడ్డిగారు నిరాకరించారు

ప్రకాశం-సంజీవరెడ్డిగారలు సంప్రదింపులు సాంతం ఆయ్యాక రాష్ట్రనిర్మాణానికి ఒక పరిష్కరణను సమావేశపరచనున్నారని అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు. సంజీవరెడ్డిగారు నిన్న రాత్రి సంజీవిరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించడానికిగాను విజయవాడ వెళ్లారు రేపుఉదయం తిరిగి వస్తారు.

పాకిస్థాన్ సేనల అక్రమ కాల్పులు

సరిహద్దు రక్షణదళాలు కంటబడగానే తోక ముడుపు

సిల్లాంగు, నవంబరు 15: భారతీయుంతియా కొండజిల్లా పశ్చిమ ప్రాంతంలోని గంగానగరులో యీ నెల 11 వ తేదీనాడు పాకిస్థాన్ సేనలు భారతీయ పౌరులపై నీతిరీతి లేకుండా అక్రమ కాల్పులు సాగించిన వర్తమానం ఇప్పుడే యిక్కడ వినవచ్చింది

ఆ రోజున కొంతమంది భారతీయులు బజారుపనిమీద చేరపారాలకు వెళ్ళగా, పాకిస్థాన్ సేనలు ఆ దారిపై కాల్పులు ప్రారంభించారట

ఇంతలో ఆ ప్రాంతంలోనే తిరుగుతుండిన అస్సాము సరిహద్దు రక్షణదళాలు రంగంమీద అవతరించి ప్రతికాల్పులకు లంకించుకొనే సరికి పాకిస్థాన్ సేనలు సడీచప్పుడు లేకుండా పరారైనవి మాయ మైపోయారట భారతీయుల వైపున యెవరికీ గాయాలు తగిలిన వార్త ఇంతవరకూ లేదు

స్వామీసీతారాంఢిల్లీ ప్రయాణం వాయిదా

కారణం చెప్పడానికి నిరాకరణ

మదరాసు, నవంబరు 16 "ప్రస్తుత పరిస్థితులలో కల్పిత పరిణామంవల్ల నా ఢిల్లీ యాత్రను వాయిదా వేశాను" అని స్వామిసీతారాం ఇవాళ ఉదయం ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు వారి పూర్వ నిర్ణయం ప్రకారం 16వ ఢిల్లీ బయలుదేరవలసి ఉంది కాని ఇప్పుడు ఆ నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నారు అంతకు మించి ఈ విషయమై ప్రస్తావించ నిరాకరించారు

నిన్న సాయంత్రం సౌమ్యభాగ్, లోనే మద్రాసు ఆంధ్ర స్థానికాంధ్రుల పథకాశా సూర్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది సామి వెంకటాచలంచెట్టి పంచాగ్నుల సూర్యనారాయణ, తెన్నేటి విశ్వనాథం, డా॥ కె వి స్వామి, సీతారాం, తేతి వలపతి మున్నగువారు హాజరయ్యారు

ఆంధ్రరాష్ట్ర సాధనకు ప్రకాశం-సంజీవరెడ్డిగారలు కలసి పనిచెయ్య నిశ్చయించుకొన్నందున స్వామి సీతారాం తమ ఢిల్లీ యాత్రను, పొట్టి శ్రీరాములుగారు తమప్రాయోపవేశాన్ని విరమించాలని పథకాశా తీర్మానించారు స్వామి సీతారాం ఒకరాత్రి గడువుకోరారు ఈ ఉదయం ప్రస్తుతానికి తమ యాత్రను వాయిదా వేశామన్నారు పొట్టి శ్రీరాములుగారి పట్టుకు రాత్రి ఒక రాయబారవర్గంవారు నెల్లి ప్రాయోపవేశాన్ని విరమించగోరగా ఇవాళ 3½ గం॥ ల వరకు వారు వ్యవధి అడిగారు

స్వామివారు ఢిల్లీ యాత్రను విరమించి ఐక్యబాధనకు దోహదం చేస్తున్నందుకు శాసనసభ్యులు సత్కార్యదర్శి బాబిలాల గోపాలకృష్ణయ్యగారు తమ హర్షాన్ని తెలుపుతున్నారు

ఆంధ్ర శ్రేయోభివృద్ధి సంఘం

ఆంధ్ర శ్రేయోభివృద్ధి సంఘ కార్యవర్గంవారు 14 వ తేదీన శ్రీ యార్ విరంగాచార్యులుగారి అధ్యక్షతను సమావేశమై తీ క్రింది తీర్మానాలు చేశారు ఆంధ్రరాష్ట్రం సాధించే ఉద్దేశ్యంతో ప్రాయోపవేశం చేస్తున్న శ్రీ పొట్టి శ్రీరాములుగారి ఆరోగ్యస్థితి ఆందోళనకరంతో ఆయన తన సంకల్పంలో కృతార్థుడు అగునట్లు దేవుడు అతనికి శక్తినివ్వవలెనని ప్రార్థిస్తూ ఒక తీర్మానం చేశారు ఆంధ్రరాష్ట్రం నిర్మాణ సమస్య యడల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీయన్ సంజీవరెడ్డి వంటి ఆంధ్రనాయకుల దృక్పథము మారి ఆంధ్ర నాయకులలో ఒక మార్పు కలుగునట్లు ఈ వేళ అధికారరీత్యా ప్రకటించబడింది ఛోర్వాన్‌కు ఉత్తరంగా వున్న జాక్సన్ మిట్టమీదనుంచి ఐక్యరాజ్య సైన్యాలు గత రాత్రి తిరోగమించాయి

పశ్చిమ రంగంలో నిన్న పడిలేయి వేళ యాంఛాంగ్‌కు పశ్చిమోత్తరంగా ఐక్యరాజ్య గస్తీదళాలు ఒక కమ్యునిస్టు పటాలాన్ని తరిమికొట్టాయి

తూర్పు రంగంలో కోసాంగ్‌కు దక్షిణంగా ఐక్యరాజ్య సైన్యాల ఆక్రమణక్రింద వున్న ఒక పర్వతంమీద కమ్యునిస్టులు దాడి చేసి ప్రతిదాడులైనారు

తూర్పు కోస్తాలో హాంకాంగ్ ప్రాంతంలో సూపర్ ఫార్టరెస్ బాంబరు విమానాలు గత రాత్రి 100 టన్నుల బాంబులను మిలిటరీ లక్ష్యాలమీద ప్రయోగించాయి

సంస్కృత విజ్ఞాన సముద్ధరణ

రిపబ్లిక్ అధ్యక్షుని ఉద్బోధ

కాశీ, నవంబరు 15 సంస్కృత విజ్ఞానమును పునరుద్ధరించడం అవసరము ఈ విజ్ఞానమును పునరుద్ధరించి నప్పుడే ప్రస్తుత విద్యావిధానానికిన్నీ గర్భగుడులకును యేర్పడిన అంతరం తొలగుతుంది మూలవిజ్ఞాన సంరక్షణకు యిది అత్యావశ్యకము' అని అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్ గారు నేడు యిక్కడ ఉద్బోధించారు

సంస్కృతి సమ్మేళన ద్వితీయ సమావేశంలో ఉపన్యసిస్తూ అధ్యక్షుడు ఇలా అన్నారు 'సత్యనిరతి, స్వార్థరహిత సేవ, న్యాయము అనే ఉన్నత శాసనాలతో సంస్కృత సారస్వతము నిండివున్నది ప్రపంచ కష్టాలను తరించడానికి వీటికంటే మేలుమార్గాలు లేవు మానవుడు తత్వార్పణంగా, అందరి యోగక్షేమాలకుగాను కర్మలు చేయాలి ఇది విఫలమండి తప్పించుకునే ప్రయత్నంకాదు స్వార్థంకోసం మానవుడు కర్మలు చేయగూడదు ఈ క్రిందటి దేశంవల్ల తామసకర్మలు చేస్తున్నామని మానవుడు భావించాలి ఈ ఆదేశాలను సిరసావహించినప్పుడే మానవుడు అహంకారమును విసర్జించి విశాలభావుకుడౌతాడు సంస్కృత కవులు, సంస్కృతి వాఙ్మయము యిట్టి ఉన్నతాదర్శ ప్రేరితమై ఉన్నది భారతదేశం ప్రపంచానికి యిచ్చదగిన సందేశంఇదే, ఫాక్టరీలలోను, భూమిలోను పనిచేసేవారు యిట్టి ఆశయప్రపూరితులై వున్నప్పుడే భారతదేశం యీసందేశం ఇవ్వగలుగుతుంది ఇట్టి స్వర్ణయుగమునకై మనం కృషిచేయాలి కాని యిప్పుడు సాంకేతికవిద్యకు నేటికి వున్న అంతరము తొలగితేకాని యిట్ట స్వర్ణయుగంరాదు ఈఅంతరం తొలగించడానికి సంస్కృత విజ్ఞాన సముద్ధరణము అవసరము ఇందుకు మొదటి చర్య శ్రీకృష్ణభగవానుని కర్మక్షేత్రమైన సౌరాష్ట్రములోను, రెండవ చర్య పరమశివుని క్షేత్రమైన వారణాశిలోను తీసుకొన్నారు శివకృష్ణుల ఆశీర్వాదంవల్ల ఈపని సంతృప్తికరముగా సాగుతుందని ఆశిస్తున్నాను జనసామాన్యముయొక్క ఆశయములకు, భావములకు మనము మన విధానాలను నిర్వచించాల్సివున్నది

ఈ కారణంచేతనే నేను సంస్కృతి విజ్ఞానమును పునరుద్ధరించాలని కోరుతున్నాను మన కార్యక్రమము మన జాతీయ విజ్ఞాన సంపదకు అనుగుణంగా నున్నప్పుడే జాతి ఒక్కనిపనికి నిలవగలదు సంస్కృతి వాఙ్మయం మూలకంగానే మనం మన జాతీయాశయములను తెలుసుకోగలము కనుక సంస్కృతవిజ్ఞానమును మనము పునరుద్ధరించవలసివున్నది

కొరియా యుద్ధం

టోకియో, నవంబరు 16 మధ్య రంగంలో కమ్యూనిస్టులు గత రాత్రి పిన్‌పాయింట్ పర్వతంమీద దాడి జరపగా, ఐక్యరాజ్య సైన్యాలు 50 విమానాలపేరు పోరాడి వారిని తిరుగగొట్టినట్లు, ఈ వేళ అధికారరీత్యా ప్రకటించబడింది ఛోర్వాన్‌కు ఉత్తరంగా వున్న జాక్సన్ మిట్టమీదనుంచి ఐక్యరాజ్య సైన్యాలు గత రాత్రి తిరోగమించాయి

పశ్చిమ రంగంలో నిన్న పడిలేయి వేళ యాంఛాంగ్‌కు పశ్చిమోత్తరంగా ఐక్యరాజ్య గస్తీదళాలు ఒక కమ్యునిస్టు పటాలాన్ని తరిమికొట్టాయి

తూర్పు రంగంలో కోసాంగ్‌కు దక్షిణంగా ఐక్యరాజ్య సైన్యాల ఆక్రమణక్రింద వున్న ఒక పర్వతంమీద కమ్యునిస్టులు దాడి చేసి ప్రతిదాడులైనారు

తూర్పు కోస్తాలో హాంకాంగ్ ప్రాంతంలో సూపర్ ఫార్టరెస్ బాంబరు విమానాలు గత రాత్రి 100 టన్నుల బాంబులను మిలిటరీ లక్ష్యాలమీద ప్రయోగించాయి

వైద్యకళాశాలల్లో పిట్టలపద్ధతి పెట్టి ఎక్కువమందిని చేర్చుకోవాలి

ఆలిండియా మెడికల్ కౌన్సిలు సిఫార్సు

న్యూఢిల్లీ, నవంబర్ 15 తగిన ఏర్పాట్లుచేయడానికి అవకాశమున్నటి అన్ని వైద్యకళాశాలల్లోనూ రెండు షిఫ్టుల పద్ధతిని వెంటనే ప్రవేశపెట్టవలసిందిగా మెడికల్ కౌన్సిలువారు సిఫార్సు చేశారు దేశంలో వైద్యులకొరతను తీర్చడానికి ఇది చాలా అవసరమని వారు ఉద్ఘాటించారు

ఆమోదించిన అసలు విద్యార్థుల సంఖ్యకు పైగా 25 శాతం హెచ్చుగా విద్యార్థులను ఏ టేటా చేర్చుకోవడానికి వైద్యకళాశాలలకు అనుమతి యివ్వదగునని కూడ కౌన్సిలు వారు సిఫార్సు చేశారు

వైద్యవృత్తికి కనీస ప్రమాణంగా తాము నిర్ణయించిన యోగ్యతకన్నా తక్కువైనట్టి యోగ్యతగల గ్రామవైద్యులకుగాను నిర్ణయింప తలపెట్టిన మద్రాసుప్రభుత్వంవారి యోచనకు కౌన్సిలువారు కించపడుతూ, దేశమంతటా ఒకే ప్రమాణం ఉండడం మంచిది కాబట్టి తమ యోచనను విరమించుకోవలసిందిగా మద్రాసుప్రభుత్వాన్ని కోరారు

వృత్తి చదువులతో పాటు గ్రామశిక్షణ కూడ కొంతమేరకు వైద్యవిద్యార్థులకు వైద్యవిద్యతోపాటు కొంతకు కొంత సైనికశిక్షణ యిస్తించడం చాలా అవసరమని కూడ వారు సిఫార్సు చేశారు. శరీరదారుఢ్యం లేని వారిని మినహాయిస్తే మినహాయించవచ్చునని కూడ వారు చెప్పారు

జోహాన్స్‌బర్గ్, నవంబర్ 15 — తమ పేరిట పండబడిన ఒక రిజిస్టర్ ఉత్తరాన్ని తిపాలా కాళాధికారులు పోలీసులకు అప్పగింత చేసినట్లు పత్యాగ్రహోద్యమ సహాయనిధి అధికారులు యీవేళ ప్రకటించారు అటార్నీ జనరల్ ఉత్తర్వుపై తామీ ఉత్తరాన్ని పోలీసులపరం చేసినట్లు తపాలాశాఖాధికారులు తెలియజేశారట.

పాకిస్థాన్‌తో ఏర్పడిన సమస్యలు విధిగా సామరస్యంద్వారా తేలవలసినవే

తూర్పుబెంగాలు అల్పసంఖ్యాకుల సమస్యపై ప్రజాసభలో విమర్శలకు నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, నవంబరు 15: తూర్పుబెంగాలులోని అల్పసంఖ్యాకవర్గాల స్థితిగతులనుగూర్చి ప్రజాప్రతినిధుల సభలో ఈవేళ జరిగిన దీర్ఘచర్చకు సమాధానమిస్తూ, ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ, పాకిస్థాన్‌వల్ల పరుషవైఖరిని అవలంబించడంవల్ల ఇప్పుడేకాదు యెప్పటికిన్నీ ఈ సమస్య పరిష్కారం కాదనీ, దూరదృష్టి ప్రయుక్తమైన సౌమ్య విధానాన్ని అనుసరించడమే కర్తవ్యమనీ స్పష్టం చేశారు

ఇండియా పాకిస్థాన్‌లమధ్య కొందరికుల ప్రవాహాన్ని అరికట్టడానికి భారతప్రభుత్వం తీసుకుంటున్న కర్యలను యీ సభకారు ఆమోదిస్తున్నారంటూ సర్దార్ అమర్ సింగ్ గారు చర్చాంతాన తెచ్చిన ఒక పరగ 216 ఓట్ల తేడాతో ఆమోదింపబడింది 59 మందిసభ్యులు యీపరగణకువ్యతిరేకంగా వోటుచేశారు. మిగతా సభ్యులు ప్రతిపాదించిన ఇతర పరగణలన్నీ నిరాకరించబడ్డాయి

ఇండియా పాకిస్థాన్‌లమధ్య ఏర్పడిన సమస్యలను మతపర్వ దృక్షితమైన దృష్టితో కాక రాజకీయ దృష్టితో పరిశీలించ వలసిందిగా సభ్యులకు పండిట్ నెహ్రూ విజ్ఞప్తిచేశారు భారత ప్రభుత్వం రాజకీయ నేతృత్వంతో యీ సమస్యలను పరిష్కరించాలని చూస్తున్నదనీ, కాని మనవేళంలోని కొంతమంది వ్యక్తులూ పంపిణీలూ చేస్తున్న ఆపలాపాలవల్ల నేమి, పాగిస్తూవున్న కార్యక్రమాలవల్ల నేమి భారత ప్రభుత్వం యొక్క యీ కృషిఅంతా వ్యర్థమై పోతుందనీ, పండిట్ నెహ్రూ అన్నారు

"ఇండియా పాకిస్థాన్‌ల మధ్య ఏర్పడిన సమస్యలు ఇవాళ కాకపోతే రేపైనా సామరస్య మార్గంద్వారాగా పరిష్కారం కావలసివేకాని పొరుపు వ్యం ద్వారా తీరవికావు ఇరుపొరుగున నివసించేవారి మధ్య తాత్కాలికంగా ఏవైనా పొరుపులువచ్చినా అవి అంతలోనే సమసిపోయి మళ్ళీ సఖ్యత ఏర్పడడంఅన్నది ప్రకృతి ధర్మం.

ఇండియా పాకిస్థాన్‌లమధ్య ఉత్తరోత్తరా స్నేహసంబంధాలు వృద్ధి అవుతాయనడానికి నాకు అనుమానం లేకేమున్నూ లేదు అవి ఎంతటి బలమత్యంలో లేదా రెట్టి బల్యతలో పర్యవసిస్తాయి అన్నది నేను చెప్పలేను

భారతప్రభుత్వం ఇప్పుడు ఈ సభలో కొందరుసభ్యులు చేసిన సూచనలను బట్టి ప్రవర్తించినట్లయితే ఫలితం ఎలా వుంటుందో ఊహించుకోడానికే నాకు భయంవేస్తున్నది" పాకిస్థాన్ లో వి అల్పసంఖ్యాక వర్గాలను పాకిస్థాన్ ప్రభుత్వం హింసిస్తున్నట్లే భారత ప్రభుత్వం కూడా యిక్కడి అల్పసంఖ్యాక వర్గాలను హింసించాలని డా॥ ఖరేగారు బహిరంగంగా యీ సభలో ప్రతిపాదించడం పరమాశ్చర్యంగా వుందంటూ, ఈప్రతిపాదనను మానవసభ్యతా మర్యాదులకుగాక దేశహితానికి సైతం విరుద్ధమైనదిగా పండిట్ నెహ్రూ గర్జించారు

తూర్పు బెంగాలులోని అల్పసంఖ్యాక వర్గాలు ఎట్టి బాధలకు లోనవుతున్నదీ భారత-తప్రభుత్వానికి తెలియనివి విషయం కాదు ప్రభుత్వం ఈ విషయంలో తగినంత శ్రద్ధ పట్టడంలేదనే ఆరోపణ యెంతమాత్రం యథార్థంకాదు ఈ వ్యవహారాన్ని సంతృప్తికరంగా పరిష్కరించడానికి నాకు అవకాశం లేకపోయింది

(2 వ పేజీ చూడుడు)

ఇండియాకు దలైలామా రాక?

మహాబోధి సంఘంవారి కృషి

బెనారెస్ నవంబరు 15 సారనాథ్‌లో జరగనున్న స్వర్ణోత్సవాలకు ఆయనను ఎలాగైనా రప్పించడానికి మహాబోధి సంఘంవారు చేస్తున్న ప్రయత్నాలు గనక ఫలిస్తే టిబెట్టు దేశాధినేత దలైలామా ఈ నెల ఆఖరువారంలో భారతదేశానికి రావచ్చు మహాబోధిసంఘంవారి ఆహ్వానానికి దలైలామా అంతిమ సమాధానం ఇంతలోనే రాగలదని భావించవలసివున్నది

ఈ నెల 29 30 తేదీల్లో జరగనున్న ఈ మహోత్సవాలకు కాంబోడియా మహారాజు, భూటాన్ సిక్కిం మహారాజులు మొదలైన పెద్దపెద్దలు విదేశాలనుంచి వారా మంది విజయంచేయనున్నారు

కాశ్మీర్ అధిపతి ఎన్నికకు అధ్యక్షుని ఆమోద ముద్ర

రాష్ట్రశాసనసభ విజ్ఞప్తిపై ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 15 యువరాజు కరణ్ సింగ్‌ను సర్దార్-ఇ-రియాసత్‌గా తాము ఎన్నుకున్నామనీ, తమ ఈ ఎన్నికను ఆమోదించవలసిందనీ కోరుతూ, జమ్మూ-కాశ్మీర్ శాసనసభ నిన్నటిరోజున ఇండియా అధ్యక్షునికి అభికారరీత్యా ఒక విజ్ఞాపనను పంపింది ఆ విజ్ఞప్తిని అనుసరించి, కరణ్ సింగ్ గారిని జమ్మూ-కాశ్మీర్ సంస్థానానికి సర్దార్-ఇ-రియాసత్‌గా గుర్తిస్తూ అధ్యక్షుడు ఈవేళ ఒక ప్రకటన జారీ చేశారు

కరణ్ సింగ్ గారు రాజ్యాధిపతి పదవిని నవంబరు 17 వ తేదీన స్వీకరిస్తారు ఇతర 'ఇ' తరగతి రాష్ట్రాలలో రాజప్రముఖ్ పదవి యేలాటిదో జమ్మూ కాశ్మీర్ సంస్థానంలో యీ సర్దార్-ఇ-రియాసత్ పదవి అలాంటిదే ఈ విషయాన్నే అధికారరీత్యా స్పష్టీకరిస్తూ అధ్యక్షుడు ఈ వేళ పాత ఉత్తర్వులకు రెండు సవరణలుకూడా జారీచేశారు

ట్యునిస్, నవంబరు 15 ట్యునీషియన్లు నేటి రాత్రి శబ్దవేధ మిలిటరీ బారీలమీద దాడిచేసి 4 గురు సైనికులను హతమార్చి మరి 6 గురిని గాయపరిచారు

కాశ్మీరులో జమీందారీ పద్ధతి రద్దు

శ్రీనగర్, నవంబరు 15 సంస్థానంలో జమీందారీపద్ధతి రద్దుచేయాలంటూ తెచ్చిన ఒక అనధికార తీర్మానాన్ని కాశ్మీరు శాసనసభ ఇవాళ హర్షధ్వానాల మధ్య ఆమోదించింది

ఈ జమీందారీ పద్ధతి ప్రభుత్వానికి ఒక బరువుచేటని తీర్మానంలో పేర్కొనబడింది ఇది పాతకాలపు వాసనఅనీ, ఇప్పటి ప్రజాస్వామిక వ్యవస్థకు ఇది తగదనీ తీర్మానాన్ని ప్రతిపాదించిన సభ్యుడు చెప్పాడు

త్వరలోనే అమలు

కాశ్మీరు రెవిన్యూమంత్రి మీర్జా అఫ్జల్ బేగ్ గారు ఇవాళ సాయంకాలం పత్రికావిలేకర్లతో మాట్లాడుతూ, శాసనసభ ఇవాళ ఆమోదించిన తీర్మానానుసారంగా ప్రభుత్వంవారు త్వరలోనే జమీందారీ పద్ధతిని రద్దుచేస్తారని చెప్పారు స్థూలంగా ఈ సంస్థానంలో 150 జమీందారీలున్నాయనీ, శాసనసభ నిర్ణయానికి ప్రభుత్వం మరుమోదక లేకుండా కట్టుబడుతుందనీకూడ ఆయనఅన్నారు.

ద. ఫార్మోజాలో తుపాను

50 మంది మరణము 500 మందికి గాయాలు

పైపే (ఫార్మోజా) నవంబరు 15 నిన్న ద ఫార్మోజాలో వీచిన ప్రచండమైన తుపానులో 50 మంది మరణించారు. అధమపక్షం 500 మందికి గాయాలుతగిలాయి వేలకొలది ప్రజలు నిలువనీడలేనివారైనారు గాలి గంటకు 115 మైళ్ల వేగంతో వీచింది దాదాపు చేయియిండ్లు కూలిపోయినవి ఇంకా 2,500 యిండ్లకు నష్టం కలిగింది

దక్షిణాఫ్రికా జాతివిద్వేషంపై ఆసియా-ఆరబ్ రాజ్యాల తీర్మాన ప్రతిఘటనకు అమెరికానిర్ణయం

ఐక్యరాజ్య కార్యాలయం, నవంబర్ 15 దక్షిణ ఆఫ్రికా జాతివివక్షణ విధానాలమనురించి దర్యాప్తు జరగడానికి ఐక్యరాజ్యసమితి ఒక కమిషన్‌ను నియమించాలంటూ ఆసియా ఆఫ్రికా రాజ్యాలుతెచ్చిన తీర్మానాన్ని తాము ప్రతిఘటింప దలచామని, అమెరికా ప్రతినిధి వాల్టర్ ఏ ఫ్స్రిగ్ ఈవేళ రాజకీయ కమిటీలో తెలియజేశారు

స్వదేశంలో దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం అనుసరించే విధానాలను సూర్పి ఐక్యరాజ్యసమితి ప్రమేయం పెట్టుకోకూడదనీ, అట్లా ప్రమేయం పెట్టుకొనే అధికారం సమితికి లేదనీఅంటూ దక్షిణ ఆఫ్రికా ప్రతినిధి ప్రవేశపెట్టిన తీర్మానం కూడా తమకు అంగీకారయోగ్యం కాదని ఆయన స్పష్టంచేశారు సమితికి యీ విషయాన్నిగురించి చర్చించే అధికారం లేకే లేదనడానికి తాము అంగీకరించమనీ, కాకపోతే, దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వాన్ని ప్రోత్సహించని ఆ దేశంలో బలవంతాన సంస్కరణలను ప్రవేశపెట్టించడం ఎలా అసాధ్యం గనుకనున్నూ అంతటి అధికారం సమితికి లేదు గనుకనున్నూ, ఈ వ్యవహారంలో సౌమ్యధోరణిని అవలంబించడమే యుక్తం అనీ అమెరికా ప్రతినిధి సూచించారు

ఈ పైపెచ్చిన కారణాలచేత, తాము ఆలోచించి ఆలోచించి తుదకు ఆరబ్ ఆసియారాజ్యాల తీర్మానానికి వ్యతిరేకించి యీ రాజ్యాలు ప్రతిపాదించిన సవరణను బలపరచడానికి నిశ్చయించుకొన్నట్లు ఫ్స్రిగ్ చెల్లడించేశారు

ప్రత్యేకం దక్షిణ ఆఫ్రికాపేరత్తకుండా ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం వహిస్తున్న దేశాలన్నీ సమితి మానవహక్కుల ప్రకటనకు అనుగుణంగా తమ విధానాలను సంస్కరించుకోవాలని శ్యాండి నేవియా రాజ్యాలు తమ సవరణలో మాత్రప్రాయంగా నిర్దేశించాయి.

"మద్రాస్ సమస్య పరిష్కారం కానిదే ఆంధ్రరాష్ట్రం రాదు"

ఆంధ్రవిద్యార్థుల విజ్ఞానసభలో శ్రీ సాంబమూర్తిగారి ఉద్ఘాటన

పట్నంకొరకు రాష్ట్రం వదులుకోవడం వివేకుల లక్షణంకాదని శ్రీ గోపాలకృష్ణయ్య హెచ్చరిక

మదరాసు, నవంబరు 15 "రాష్ట్రమూ, నగరమూ ముందు ఏది అవసరమో, ఏది కావాలో మనము తేల్చుకోవాలి రాష్ట్రం లేకపోవటవలన కలుగుతున్న నష్టం అందరికీ తెలిసియే వుంది వచ్చినంతవరకు పుచ్చుకొని వివాదగ్రస్త విషయాలు గురించి కృషి చేయుటయు కృతమూ తెలివిగల పనియే, కనుక మనము ముందు నిర్వివాద ప్రాంతాలతో రాష్ట్రమును సాధించుటకు కృషి చేయాలి" అని శ్రీ కాబిలాల గోపాలకృష్ణయ్యగారు అన్నారు

శ్రీ గోపాలకృష్ణయ్యగారు ఇవ్వాళ సాయంత్రం నగర్న మెంటు ఆర్ట్సుకళాశాలలో చెన్నపురి ఆంధ్ర విద్యార్థి విజ్ఞాన సమితివారి జైజ్ఞానిక ఉత్సవములో ప్రసంగించారు. శ్రీ బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహించారు

విద్యార్థి అధ్యక్షుడు శ్రీ వి. రామచంద్రరావుగారు అధ్యక్ష, ఉపాధ్యక్షులను సదస్సులకు పరిచయం. చేసిన తరువాత శ్రీ గోపాలకృష్ణయ్య గారు మాట్లాడుతూ యిల్లా అన్నారు "రాష్ట్రం లేకపోవుటవలన ఆంధ్రులకు దేశంలో వామరూపాలు లేకుండా వున్నాయి. మదరాసీలని పిలవబడే దుర్గతి పట్టింది మన చరిత్ర చూద్దామా మనోన్నతమైనది జనాభా చూద్దామా కష్టతరమే యేమీ లేదు జాతీయోద్యమము మనకు ప్రాధాన్యమిచ్చినందున ఆంధ్రులకు రాష్ట్రం ఇవ్వబడింది ఆంధ్రరాష్ట్రం ఏర్పడితే అది ప్రస్తుత పరిపాలకుల చెప్పుచేతల్లో వుంటుందో వుండదో నన్న భయం వున్నందున అందరూ కావాలంటున్నా రాష్ట్రం రావటంలేదు. దానికి తెలంగాణా, రాయలసీమ, సర్కార్ల సమస్యలను అడ్డం చూపుతారు అని నిజమైన సమస్యలు కావు అవి కొందరు స్వప్రయోజనపరులు లేవదీసే సమస్యలు అల్లా చూపినవారు రాయలసీమ సమష్టి రాష్ట్రంలోవుండి ఏమి కావుకుంది తొలుంతప్ప ఏమీ లేదు అసలు అభివృద్ధిని తొలగించి సమసాజాభివృద్ధి చేయుటకే శ్రీబాగ్ ఒప్పందం ఏర్పడింది అయితే అందులో జిల్లాలకు సమాన ప్రాతినిధ్యం వుండాలనే కనక ప్రస్తుత ప్రజాస్వామ్య సిద్ధాంతములు రిత్యా అసలు జరుగుటకు వీలులేదు రాయలసీమ అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వకతప్పదు. వారికి ప్రత్యేక విశ్వవిద్యాలయం కూడ వుండితీరాలి రాష్ట్రం రాకపోవుటమే రాయలసీమలో విద్యాభివృద్ధిగాని, పారిశ్రామికాభివృద్ధిగాని జరుగకేదు రాష్ట్రం ఇవ్వకుండుటకు అసాధ్యమైన షరతులు పెట్టటం కేంద్రప్రభుత్వ విధానముగ కనిపిస్తుంది శ్రీబాగ్ ఒడంబడికనాటికి మదరాసు సమస్యలేదు అది దోమిలా ఏర్పడిన పేచీ ఆంధ్రజాతి సజీవంగవుండాలంటే, వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి కావాలంటే ముందు రాష్ట్రం ఏర్పడాలి పుమ్మడి రాష్ట్రంగ వున్నంతకాలము రాయలసీమ బాగుపడదు. ముందు ఆంధ్రరాష్ట్రం కావాలి, మదరాసు నగరం కావాలో ఆలోచించుకోవాలి మదరాసును కావాలనటం బాలమును విడిచి గట్టుకోసం పట్టుబట్టినట్లు వుంటుంది మదరాసును విభజించాలన్నా, ప్రత్యేక రాష్ట్రంచేయమని కోరినా మదరాసు పైనమనము హక్కు వదులుకున్నట్లే మనకు రానప్పుడు యింకొకరికి పోగూడదు అనే ఆవేశంలో మద్రాసును నగర రాష్ట్రం చేయాలని కొందరు అంటున్నారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడగానే మదరాసు అరవ రాష్ట్రంలోకి పోతుందనే అభిప్రాయము తిప్పి వ్యక్తికృషి ఎంత గొప్పదైనా కార్యం సాఫల్యం గాదు ప్రజాసేవకం అంతా పూనుకోవాలి రాష్ట్రం లేకపోతే మనము ఏమీ చేయలేము గనుక ముందు రాష్ట్రం ఏర్పడాలి వచ్చినంత వరకు లభ్యమైన వివాద ప్రాంతాలతో రాష్ట్రం ఏర్పాటు చేయాలనే కోరికకు కాలకూడం పట్టింది శ్రీ ప్రకాశంగారు పంజేవ రెడ్డిగారు కలుసుకున్నారు మదరాసు నగరం గురించి అంగీకారయోగ్యమైన మార్గంకోసం ప్రయత్నిస్తున్నారు విచ్ఛిన్నత్తితే రాష్ట్రం రాదు, ఈ లోజున ఆంధ్రదేశంలోనూ తన విశ్వాసం ఏర్పడుతోంది స్వామి సీతారాం ఉపవాసంవల్ల ఏర్పడిన ఉత్సాహం ఉద్రేకములను పునరుజ్జీవింప చేయుటకు శ్రీ శ్రీరాములుగారి ఉపవాసం ఉపయోగపడుతుంది శ్రీరాములుగారు ఉపవాసం ప్రారంభించి 28 రోజులయింది వారు ప్రమాద దశలో ప్రవేశించారని ఇవ్వాళ డాక్టరు అన్నారు మదరాసు సమస్య పరిష్కారముకానిదే ఆంధ్రరాష్ట్ర సమస్య పరిష్కారం కాదు ఈ సమస్య పరిష్కారము కానిదే ఇండియా ప్రభుత్వం కదలదు ఆ విషయాన్ని వారెన్నోసార్లు స్పష్టం చేశారు మదరాసులోఆంధ్రులకు అరవలకు సమాన హక్కులున్నాయని 1919 నుండి అనేక సందర్భాలలో అనేకమంది ధృవపర్చారు మదరాసు సమస్య ఈనాడు ఏర్పడిందికాదు ఆవేశం, ఉద్రేకం లేకపోతే మానవునికి అభివృద్ధి లేగు ఆవేశం వుండవలసిందే అందరికీ సౌకర్యముగ వుండాలంటే మదరాసు కమిషనర్ రాష్ట్రం అయితీరాలి ఆంధ్ర రాష్ట్రం తిమిళనాడు రెండు రాష్ట్రాలు అభివృద్ధి పొందాలంటే ఉభయులమధ్య స్నేహ సౌభార్యత్వాలు పెంపొందాలి అందుకు మదరాసును కమిషనర్ రాష్ట్రంచేసి రెండు రాష్ట్రాల ముఖ్య పట్టణాలు అక్కడే వుండాలి ఈ విషయాన్ని లార్డు ఎర్స్కిన్ అంగీకరించి కారణాంతరాలవల్ల తరువాతి - అభిప్రాయాన్ని మార్చుకున్నాడు దీనిలో కొంతగూడు పుతాణీ జరిగినమాట వాస్తవం తరువాత గవర్నరుగ వచ్చిన ఆర్డర్ హారోక్ కూడ మదరాసుఆంధ్రులకు, తిమిళులకు సమిష్టి కేంద్రంగ వుండవలెనని కోరారు ఈ అభిప్రాయమే నాకుకూడ సాంక్షనీయం అదిలో నాయకత్రయం నివేదికను బలపరచిన శ్రీ సంజీవరెడ్డి, కళా వెంకట్రావుగార్లు కూడ ఇప్పుడు వారి అభిప్రాయములను మార్చుకున్నారు మదరాసు ఉభయులకు కేంద్రంగ వుండవలెనే వారుకూడ వాంఛిస్తున్నారు. వారు తిరిగి మంచి పంథా త్రొక్కినందుకు వారిని అభినందించవలసి వుంది మదరాసు నగరం సమష్టి నగరంగ ఉండటం ఉభయులకు శ్రేయస్కరం ఈ నగరంపై ఆంధ్రులకు అరవలకు, కన్నడులు, మళయాళీ, గుజరాతులకుహక్కువుంది ఏ తెగవారినీ నగరంపై హక్కు వదులుకోమనటం అధర్మం అని అన్నారు

విద్యార్థి కార్యదర్శి శ్రీ కె వెంకటేశ్వరరావుగారు వందనము అర్పించిన తరువాతి కుమారి కోమల శ్రీ మాధవపెద్ది సత్యంగార్ల గానము మదరాసు క్రిస్టియన్ కళాశాల విద్యార్థులచే "వీరకుంకుమ" అనే నాటిక, లా కాలేజి, లయోలా కాలేజి విద్యార్థి బృందంచే ఎకాంకికల ప్రదర్శనంతో నాటికి కార్యక్రమం ముగిసింది.

చెన్నపురి ఆంధ్రవిద్యార్థి విజ్ఞాన సమితి

పై సమితి యాజమాన్యమున రేపు 17 తేదీ సాయంత్రం 5-30 గంటలకు మ్యూజియం థియేటరువద్ద సభ జరుగుతుంది శ్రీమతి వి చన్నఘంటమ్మగారు అధ్యక్షత వహిస్తారు శ్రీశ్రీ ఉపన్యసిస్తారు శ్రీ మురిళి కృష్ణమూర్తిగారి వాద్య గానము దేశీయ వైద్య కళాశాల ఇంజినీరింగ్, ఫెసిడెన్సీ కళాశాల విద్యార్థులచే నాటికల ప్రదర్శనము బహుమతి ప్రదానం వుంటుంది

సెక్రటేరియట్ ఆంధ్రసంఘం

పైసంఘ అధ్యర్యాన రేపు సోమవారం 17 వ తేదీన సాయంత్రం 5½ గంటలకు సెక్రటేరియట్‌లో రాయపోలు సుబ్బారావుగారు 'కవిత్వంలో కొత్తపోకడలను' గూర్చి ఉపన్యసిస్తారు

ప్రధాని నెహ్రూకు గ్వాలియరు మహారాజు ఆహ్వానం

గ్వాలియరు, నవంబరు 15 తన పోదరి కీ శ కమలారాజా జ్ఞాపకార్థంగా 20 లక్షలు పెట్టి తాను కట్టించిన ఒక కొత్త పురుళ్ల ఆస్పత్రిక ప్రారంభోత్సవం జరుపరమ్మని గ్వాలియర్ మహారాజు పండిత ఆహ్వానానికి ప్రధాని నెహ్రూ సమ్మతించినట్లు సమ్మతంగా తెలుస్తున్నది

ఇప్పటి ఏర్పాటు ప్రకారం ప్రధాని నెహ్రూ డిసెంబరు 1వ తేదిశాదు ఉదయం 11-30 గంటలకు భోపాలు నుంచి విమానంలో ఇక్కడ దిగనున్నారు అదేరోజునే ఈ కొత్త ఆస్పత్రికి ప్రారంభోత్సవం జరుపుతారు వ్యవధి ఉంటే, పర్దారు పటేలు జ్ఞాపకార్థంగా కట్టనున్న ఒక విద్యార్థి నివాసగృహానికి శంకుస్థాపన కూడా చేస్తారు మరుసటి రోజు మళ్లీ ఢిల్లీ వెళ్లిపోతారు.

పాకిస్థాన్‌లో హిందువుల దుర్భర జీవిత పరిస్థితి

భారతప్రభుత్వం తగినచర్యలు తీసుకోవాలని

పార్లమెంటులోడా॥ముఖర్జీప్రభృతులసూచనలు

న్యూఢిల్లీ, నవంబరు-15 పాకిస్థాన్ భారత దేశాల మధ్య కలహవల్ల ఉత్పన్నమైన పరిస్థితినిగూర్చి నేడు ప్రధాని నెహ్రూ ప్రజాసభలో చర్చ ప్రారంభించారు

డా॥ ఎస్. పి ముఖర్జీ, శ్రీమతి సుచేతా కృపాలనీ, డా॥ కేశవ్‌వాధవా, సర్దార్ హుకుమ్‌సింగ్, శ్రీ పి ఎస్ రాజ్ భోజ్ మున్నగు 28 గురు ఒక పవరణను ప్రతిపాదించారు పాకిస్థానులో మైనారిటీలు శాంతింగానూ, గౌరవంగానూ జీవించ గలిగే పరిస్థితులు కల్పించడానికి ప్రభుత్వంవారు 'దృఢము, సమర్థము' అయిన చర్యలు తీసుకోవాలని ఈ పవరణ కోరుతున్నది

ఆస్తుల విషయమై ప్రభుత్వ స్థాయిలో తగినయేర్పాట్లతో జనాభా పరటా జరగాలని సూచించే పవరణను శ్రీ వి జి దేశ్‌పాండే ప్రతిపాదించారు

ఇండియా పాకిస్థాన్ల మధ్య పరిష్కారం కాకుండా మిగిలివున్న సమస్యల వన్నిటనీ శాంతియుతంగా, ఆర్థిక, సాంఘిక, జైజ్ఞానిక విషయాల్లో పరస్పర మిత్రభావము పెంపొందే విధంగా పరిష్కరించాలని కోరే పవరణను కమ్యూనిస్టుపార్టీ ఆకిరణ్ రాయపుడు ప్రా॥ హెచ్ ఎన్ ముఖర్జీగారు ప్రతిపాదించారు

ఇండియా ప్రభుత్వంవారు ఈ విషయంలో యింతవరకు తీసుకొన్న చర్యల వన్నిటిని సభవారు ఆమోదించాలని కాంగ్రెసు సభ్యుడు సర్దార్ అమర్‌సింగ్ కోరారు.

ఉభయ బెంగాలులను ఏకం చేయాలని కోరే పవరణలు క్రమమైనవికావని స్పీకరు త్రోసివేశారు వీటిలో ఒకటి డా॥ బి. ఎన్ ఖరేగారి పవరణ

'ప్రభుత్వ విధానం సంతృప్తికరంగా లేదు'

ప్రభుత్వ విధానము యెంతమాత్రమూ సంతృప్తికరంగా లేదని, ఉద్దేశించబడిన ఖలిత్వాలు దానివల్ల కలగలేదని చెప్పుతూ డా॥ ముఖర్జీ ఇలా ఉపన్యసించారు "పా॥ పాకిస్థాను మైనారిటీలలో బాదాపు అందరిని పంపి వేసింది తూ పాకిస్థానులో విధిజన సమయమున ఒక కోటి 40 లక్షల మంది హిందువులు వుండేవారు వారిలో బాదాపు 4ర లక్షల మంది వచ్చి చేరారని పాకిస్థాన్ ప్రభుత్వ కట్టడపటి జనాభా లెక్కలవల్ల కనబడుతున్నది నెహ్రూ - లియాకతాలీ వప్పందాన్ని పాకిస్థాన్ భగ్నంచేసింది కొన్ని మాసాలుగా మరొక బాహుళ్యమైన తలపు ప్రారంభ మైంది . మనకు కావలసింది లెక్కలుకాదు. మైనారిటీలు పాకిస్థానులో జీవించగలరా? లేదా అనే విషయము. గత కొలది మాసాల్లో 3 లక్షల మందిని పాకిస్థానునుండి పంపివేశారని ప్రభుత్వ సంఖ్యలవల్ల తెలుస్తున్నది హిందువులపై పనను, భారతదేశంపైనను ద్వేషంవల్ల పాకిస్థాను ఉద్భవించింది పాకిస్థానును ఇస్లామిక్ రాజ్యం చేయాలని పాకిస్థాన్ స్థాపకుడు జిన్నా ఉద్దేశించాడు ఈ ఉద్దేశ్యమును ఆతని అనుచరులు పాధ్యమైన అన్ని విధాలా అమలు పెట్టారు ఇంకొ విషయము. ప్రజాస్వామిక భావాలను వెలిబుచ్చే ప్రయత్నమును పాకిస్థాన్ అధికారులు అణచివేశారు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాను, ఆతని అనుచరులు ముస్లిములయినప్పటికి చెరసాలలో మగ్గుతూ వుండడానికి యిదికారణము నేను పాకిస్థాన్ ప్రజలపై ఆరోపణచేయదంలేదు. పాకిస్థాన్ ప్రభుత్వంపై ఆరోపణచేస్తున్నాను. ఆ ప్రభుత్వం క్రూరంగా, నిరంకుశంగా, ప్రజలు తమ ప్రధాన హక్కులను చలాయించ వీలులేని విధమున వ్యవహరిస్తున్నది నేను ప్రభుత్వాన్ని అడిగే ప్రశ్నయిది. మైనారిటీల రక్షణలో మీ కేమైనా బాధ్యత వున్నదా? ప్రధాని, ప్రభుత్వంవారు ఉపద్రవకరమైన ఆత్మసంతృప్తి కలిగివున్నారు తాత్కాలికంగా ప్రజలు రావడం ఆగినందువల్ల సమస్య పరిష్కారమైనట్లే నని ప్రధాని తలుస్తున్నారు ఆయన అభిప్రాయం సరియైనది కాదు. భారతదేశం వస్తూవుండిన వారిసంఖ్య యిబ్బడిగా వుండినమాట నిజమే. కాని యిప్పుడు పాస్‌పోర్టులవల్ల యిబ్బందులు యేర్పడినవి రెండువది మెలిమెల్లిగా, ఒక్కొక్కరినే పంపించివేయడం పాకిస్థాన్ విధానంగాని అందరిని ఒక్కసారి పంపివేయడం పాకిస్థాన్ విధానం కాదు. అందరిని ఒక్కసారిగా వెళ్ళగొట్టడం పాకిస్థానుకు ప్రమాదకరము పాకిస్థానులో మైనారిటీలపై అత్యాచారాలు చూస్తున్నట్లు పాకిస్థాన్ భారత పత్రికా వార్తలు తెలుపుతున్నవి మైనారిటీ సంఘం వారికి ఉద్యోగాలు దొరకకుండా చేయడానికి, ఆస్తి అమ్ముడానికి వీలులేకుండా చేసి ఉత్తరువులను పాకిస్థాన్ అధికారులు జారీచేశారు తూ బెంగాలు నుంచి మళ్లా బాహుళ్యంగా వలస ప్రారంభ మైతే వచ్చేవారందరిని పునరుద్ధరించేస్థితిలో ప్రభుత్వం వారు వున్నారా? ఇదివరకే శరణార్థులు కొరకు 18 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టవలసివుంది ఇంకా 200 కోట్లు ఖర్చుపెట్ట ప్రభుత్వంసిద్ధంగావున్నదా? లేకపోతే పరిష్కార మార్గమేమి? తూ బెంగాలుమైనారటీల సమస్య జాతీయసమస్య జాతీయ సమస్య రాష్ట్రీయ సమస్యకాదు కనుక మనం దానికి కనుగొనే పరిష్కారం రాజకీయమైనదిగా వుండాలి భారతదేశంలోవున్న నిరపరాధులపై ప్రతీకారం చెయడంవల్ల సమస్యపరిష్కారం కాదు ప్రధాని తన బ్యాయితలను గుర్తించాలి పరిస్థితులను మరింత అధ్వాన్నం కాని వ్యవహరించడు పునరుద్ధరణ జరగాల్సిందే కాని పునరుద్ధరణకంటె అన్య సమస్యలున్నవి తూ బెంగాలు మైనారటీల రక్షణకు మార్గం కనుగొనడం అసలు సమస్య ప్రతిపక్షంవారి సూచనలువిపరీతమైనవని నెహ్రూగారు అన్నారు గాంధిమహాత్ముడు ఒకసారి వాతో అన్నమాటలు నా చెవిలో ఇంకా ప్రతిధ్వనిస్తున్నవి 'పాకిస్థాను మైనారిటీలను రక్షించకపోతే, వేరే ప్రతిక్రియలేని పక్షంలో మీ సేనను తూ బెంగాలుమీదికి పంపి, ఆ ప్రాంతాన్ని ప్రభుత్వం వశం చేసుకొని, అక్కడి ప్రజలను రక్షించాలి' అని గాంధిమహాత్ముడు నాతో అన్నాడు (ప్రతిపక్షవర్గ కరతాళధ్వనులు) వారిని రక్షించడానికి యేమో చేయాలి శాంతియుతమైన పద్ధతులకోసం అన్వేషించాల్సిందే 'శాంతి యుద్ధం ప్రకటించాలి' అని యెవ్వరూ అనరు శరణాగతులుగా యాచకులుగా వారు తిరిమివేయబడకుండా చేసేందుకు సమర్థమైన పరిష్కారం కనుగొనాలి ప్రభుత్వంవారు యీ సమస్యను అంటించుకోకుండా వుండడం బాగు వేదన కలిగిస్తున్నది ప్రధాని అధర్మాన్ని సహిస్తున్నారు ఆయన సహించడం మాత్రమే కాదు ఇతరులు గూడా సహించేటట్లు చేస్తున్నారు ఏరకమైన అధర్మాన్నయినా పరిమనం ప్రతిఘటించాలి ఏ అవసరానికైనా మనం సిద్ధంగా వుండాలి ఈ సమస్యాపరిష్కారం ఆలస్యమైన కొలది అనర్థం హెచ్చుతుంది వాస్తవికతకు అనుగుణమైన పద్ధతిని, భారతదేశానందలి కోటానుకోట్ల ప్రజల హృదయపూర్వకమైన సహకారం పొందవీలయ్యేపద్ధతిని ప్రధాని నిర్ణయించాలి"

ఉష్ట్రపక్షి వైఖరివంటి వైఖరి

పశ్చిమ బెంగాలు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ గుహగారు మాట్లాడుతూ యిలా అన్నారు తూ బెంగాలు పరిస్థితుల విషయమై ప్రభుత్వంవారు ఉష్ట్రపక్షి వైఖరిని అవలంబిస్తున్నారు కళ్లు మూసుకొని నిజపరిస్థితులను గుర్తించకుండావున్నారు ఆత్మసంతృప్తి కలిగివున్నారు ఈ ఆత్మసంతృప్తి విస్మయాతివల్ల, చేకగానితనంవల్ల ఏర్పడింది మరొక స్వతంత్రప్రభుత్వంతో వ్యవహరించే ఒప్పుడు ప్రభుత్వం సమర్థమైనచర్యలు తీసుకోడం వీలులేకపోవచ్చు అయినప్పటికీ పరిస్థితులను కప్పిపుచ్చడానికి ప్రయత్నించరాదు

పాస్‌పోర్టు పద్ధతిని అమలుచేసిన తరువాత అధికారికి తిమఆస్తి అమ్మివేసి భారతదేశానికి వస్తూ వున్న వారిని దారిలో ఆపివేశారుమోనని నాకు భయంకలుగుతున్నది పాకిస్థాన్ చర్య విధిజన వప్పందానికి విరుద్ధము కనుక ఈ వ్యవహారాన్ని వ్యక్యరాజ్యసమితికి లేదా అంతర్జాతీయ న్యాయస్థానానికి తీసుకొనివెళ్ళాలి

ముఖర్జీ సూచనలవల్ల కలిగే విపత్తు

బెంగాల్ కమ్యూనిస్టు సభ్యుడైన శ్రీ హీరేంద్రనాథ ముఖర్జీ ఇలాఅన్నారు "ఇండో పాకిస్థాన్ సమస్యలకు శాంతియుతమైన పరిష్కారం కనుక్కోవాలి పాకిస్థాన్ పరిపాలకులు మాత్రమేగాక, ఆంగ్లో- అమెరికన్ రాజ్యాలు గూడా పన్నినవలలో భారతదేశం చిక్కుకోగూడదు డా॥ ముఖర్జీ సూచించినమార్గమును అనుసరిస్తే భారతదేశానికి విపత్తుతప్పదు ఇలా అన్నంతమాత్రంచేత కొంత ఆత్మసంతృప్తి చూపే ప్రభుత్వవైఖరి సరియైనదని నేనుఅన్నట్లు భావింపగూడదు ఆర్థికఆంక్షలను గూర్చి, పాకిస్థానులోనికి సైన్యాలను నడపడం గూర్చి మాట్లాడేవారు ఒక విషయం జ్ఞాపకముంచుకోవాలి ఇట్టి దేదైనా జరిగితే కాశ్మీరు వ్యవహారంపై యిదివరకే సంతోషిస్తూన్న ఆంగ్లో-అమెరికన్ రాజ్యాలుదానిపై దూకుతాయి ఛిద్రతాపంథం దానిని గుర్తిస్తుంది తూ బెంగాలు మైనారటీల దుర్భరమైన బాధలు పడుతున్నారనేమాట వాస్తవమే కాని యిట్టి విపత్తులు కలిగినప్పుడు పరిష్కారమార్గం కనుగొనడం రాజకీయ నేతల కర్తవ్యము భారత ప్రభుత్వంవారు యింకా నిశ్చితమైన విధానాన్ని సూచించాలి. ప్యాస్‌పోర్టు విధానాన్ని తిరగదోడాలని సూచించాలి ఉభయదేశాల సామాన్యజనం పరస్పర సుహృద్భావ పూరితులై వున్నారు ఈ భావాన్ని పెంపొందించాలి. పాకిస్థానుతో వ్యవహరించే టప్పుడు భారతదేశం యుద్ధాన్ని పరిహరించాలి పాకిస్థాన్ వైఖరి యెంత కోపకారణమైనను అన్ని సమస్యలను రాయబారాల మూలమున పరిష్కరించుతామని ప్రకటించాలి"

హిందూస్త్రీలను రక్షించాలి

పాకిస్థానునందలి హిందూస్త్రీల రక్షణవిషయమై ప్రత్యేకశ్రద్ధ వహించాలని శ్రీమతి సుచేతా కృపాలనీ ప్రధానిని కోరింది.

తూర్పు పాకిస్థానుకు ఒక మైనారటీలశాఖను యేర్పరచాలనీ, ఆ శాఖను మాలానా ఆజాద్ నిర్వహించాలనీ, లౌకికరాజ్యంలో విశ్వాసమున్న 200 మంది భారత ముస్లీములను తూ పాకిస్థానుకు పంపి ఆక్కడి మైనారటీలకు విశ్వాసం కలిగించాలని లాల్ అంచింతిరామ్ కోరారు

శ్రీమతి సుచేతా కృపాలనీ

శ్రీమతి సుచేతా కృపాలనీ (ప్రజా సోషలిస్టు పార్టీ) ఇలా అన్నది "నెహ్రూ-లియాకతాలీ వప్పందాన్ని పాకిస్థాన్ భగ్నం చేసింది పాకిస్థానులో యేర్పడిన పరిస్థితులలో ఆత్మగౌరవంగలవారు యెలా జీవించగలరు? తూ బెంగాలు హిందువులయెడల తమకు బాధ్యతలేదని భారతదేశం నెప్పజాలదు కేవలము పునరుద్ధరణయేర్పాట్లు చేయడం మాత్రమేగాక తూ బెంగాలులో హిందువులు నివసించగలగడానికి ప్రభుత్వం వారు చర్యలు తీసుకోవాలి, ఆర్థిక ఆంక్షలు విధించాలనే సూచనను పరిహసించారు కాని ఈ ఆంక్షలమీద ఆధ్రకోపై విధించలేదా? అందువల నైతిక ప్రయోజనం కలిగింది. ఆర్థిక ఆంక్షలు విధించడానికి యింకా సమయం కాలేదని ప్రభుత్వం తలిస్తే మరి ఒక పరిష్కారమార్గాన్ని ప్రభుత్వం కనుగొనాలి పాకిస్థాన్‌లో దుర్భరమైన స్థితి అంతమయ్యేటట్లు చేయాలి పరిస్థితులు యిలాగే దుర్భరం గావుంటే మన జాతీయప్రతిష్ఠకు దెబ్బతినుతుంది

ప్రభుత్వంవారి వైఖరి మృదువుగాను, బలహీనంగాను వున్నదని, ప్రభుత్వంవారు ధృఢత్వం చూపాలని పండిత లక్ష్మీకాంత మైత్రా గారు అన్నారు ప్రభుత్వం వారు పాకిస్థాన్ను తీవ్రంగా హెచ్చరించాలనీ, ప్రభుత్వం మనతనం చూపవలెనుపాకిస్థానులో హిందువులే వుండరని ఆయన అన్నారు

ఆర్థిక ఆంక్షలవల్ల ప్రయోజనం లేదని, పాకిస్థానునందలి ప్రజాపక్షాభిప్రాయాన్ని బలపరచాలని శ్రీమతి రేణూ చక్రవర్తి (కమ్యూనిస్టు- పశ్చిమ బెంగాలు) అన్నది

ఆర్థికఆంక్షలు విధించడం తిప్పా అని శ్రీ ఎస్ పి. చటర్జీ అడుగుతూ ఇలా అన్నారు' భారత ప్రభుత్వము పాకిస్థాను యిబ్బందులకు నిషేధించింది పాకిస్థాన్ జనపనార కొనడంలో భారతదేశానికి యిబ్బందులు కల్పించింది ఇప్పుడు జనం కాకపోవడంవల్ల తూర్పుబంగాలలో అంతా శాంతంగా వున్నదని అనుకోగూడదు హిందువులను నాశనంచేయడమే పాకిస్థాన్ విధానంకాదు హిందువులను ముస్లిమ్ మతంలోనికి మార్చివేయడం గూడ వారి విధానమై వున్నది పాకిస్థాన్ సంకల్పానికి లొంగిపోయి తన ఆర్థికవ్యవస్థపై విపరీతమైన వత్తిడి యేర్పడడానికి భారతదేశం అంగీకరించాలా? ఆవేదే భారతదేశము నెదుర్కొంటున్న సమస్య" హిందూ మహాసభాధ్యక్షులు డా॥ ఖరే యిలా అన్నారు "పాకిస్థాన్‌ను పూర్తిగా ముస్లిమ్‌రాజ్యం చేయడానికి మైనారటీలను వెళ్లగొట్టే పద్ధతిని మనుములుగా మార్చే పద్ధతిని, దుంపనాశనంచేసే పద్ధతిని పాకిస్థాను అవలంబించింది పాకిస్థానులో హిందువుల జీవితమును గుర్తురంచేయ పాకిస్థాను కోరుతున్నది భారత ప్రభుత్వానికి ఆత్మగౌరవము, మానవకారుణ్య భావము వున్నట్లయితే అక్కడివలెనే యిక్కడి మైనారటీల పరిస్థితి గూడా దుర్భరమైయ్యేటట్లు చేయాలి"

పండిత నెహ్రూ సమాధాన మిచ్చిన తరువాత ప్రతిపక్షవర్గ పవరణల న్నిటిని సభవారు నిరాకరించారు బలవల్ల యేర్పడిన పరిస్థితి సందర్భమున ప్రభుత్వం తీసుకొన్న చర్యలను సభవారు అమోదించాలని సర్దార్ అమరసింగ్ ప్రతిపాదించిన పవరణను సభవారు 216-59 వోట్లతో అమోదించారు. ఈ పవరణతో ప్రధాని ప్రతిపాదనమును అంగీకరించినమోదట సభ హోమవారం వరకు వాయిదా పడింది

పొట్టి శ్రీరాములు గారి ఆరోగ్యం

ఆందోళనస్థితి ఏర్పడినట్లు వైద్యుల ప్రకటన

మద్రాసు, నవంబరు 16 ఆంధ్ర రాష్ట్ర సత్వర నిర్మాణానికై అమరణాంత ప్రాయోపవేశం చేస్తున్న పొట్టి శ్రీరాములుగారిని ఇవాళ లెఫ్టినెంట్ కర్నల్ టి యస్ కాస్త్రి, డాక్టరు కె నారాయణమూర్తి, డాక్టరు యస్ యల్ కొంతారావు గార్లు పరీక్ష చేశారు

"ఉల్లాసంగా మాత్ర మేమీ ఉన్నారుకాని చాలా నిత్రాహీనంగా ఉన్నారు. కంఠస్వరం బాగా మందిగించింది. నాడి అందీ అందనట్లుగా ఉన్నది హృదయ కదలిక చాలా నీరసంగా ఉన్నది నాడీస్పందనాలు నిమిషానికి రేగా ఉంటున్నాయి. మొత్తంమీద ఆరుద్రాస్థితి అట్లాగే ఉంది" అని వారు ఒక ప్రకటన చేశారు

జగ్గయ్యపేట నందికొండ మహాసభ

ప్రముఖుల సందేశాలు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేకరి)

జగ్గయ్యపేట, నవంబరు 16. నందిగామతాలూకా కాంగ్రెసు అధ్యర్యాన యీ వేళ మధ్యాహ్నం యిక్కడ నందికొండప్రాజెక్టు మహాసభ ప్రారంభమైనది మహాసభకు నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహించారు కృష్ణా గుంటూరు, పశ్చిమగోదావరి నల్గొండ తరంగలు జిల్లాలనుంచి యీ మధ్యాహ్నంవరకు, సుమారు 800 మంది ప్రతినిధులు వచ్చారు

మహాసభ జయప్రదం కావలెనని కాంక్షిస్తూ, మద్రాసు ముఖ్యమంత్రి రాజాజీ హైద్రాబాదు ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు, కేంద్ర ప్రభుత్వ కార్మికశాఖామంత్రి వి వి గిరి, గారలు మద్రాసు, హైద్రాబాదు ప్రభుత్వాల మంత్రులు యస్ కె రంగాగారు పంపిన సందేశాలు పంపించారు

"ఈ ఆశయసిద్ధికి, నా శాయశక్తులా కృషి చేస్తానని మాత్రమే నేను చెప్పగలను" అని కేంద్ర ప్రభుత్వ కార్మికమంత్రి వి వి. గిరిగారు తమ సందేశంలో తెలిపారు మద్రాసు గ్రామోద్ధరణశాఖామంత్రి ఎస్ వి.పి పట్టాభిరామారావుగారు, తమ సందేశంలో యితరప్రముఖులుండుటవల్ల మహాసభకు రాజాలకపోయినందుకు చింతిస్తున్నానని తెలుపుతూ "యీ మహాసభలో నిర్మాణాత్మకమైనదిగా, యదేచ్ఛగా చర్చలు జరిగి మహాసభ జయప్రదంగా ముగియుతనలెనని కాంక్షిస్తున్నాను"అని అన్నారు.

హైదరాబాదు మంత్రి చెన్నారెడ్డిగారు తమ సందేశంలో "ఈ మహాసభ చాలా ముఖ్యమైనదిగాభావిస్తున్నాను ఈ ప్రాజెక్టు నిర్మాణం మనదేశాభివృద్ధికి చాలా సహాయకారి కాగలదు. ఈ మహాసభ జయప్రదం కావాలని కోరుకున్నాను" మద్రాసు మంత్రులు శంకరరెడ్డి, ఎం వి. కృష్ణారావుగారలు యీ మహాసభ జయప్రదం కావాలని తమ సందేశాలలో తెలిపారు. హైదరాబాద్ ముఖ్యమంత్రి వి రామకృష్ణరావుగారు, మద్రాసు మంత్రి డి సంజీవయ్యగారు తామురాజాలక పోయినందుకు విచారం వెల్లడించారు

ఎస్ జి. రంగాగారు తమ సందేశంలో యిలా తెలిపారు'

"మనం ఒక పద్ధతిలో నిర్వీరామంగా కృషి సాగించివట్లయితే, నందికొండ సిద్ధేశ్వరం అవతికాలంలో నెరవేర్చి తీయతాయని నా నమ్మకం ఈ మహాసభ జయప్రదం కావాలని కోరుతున్నాను"

"ఖోస్లా కమిటీ శిఫార్సులు అమలు జరిగేట్లు చేయుటకు, మేమిక్కడ సర్వవిధాలా ప్రయత్నిస్తాం మహాసభ జయప్రదం కావాలని కాంక్షిస్తున్నాం అని పార్లమెంటు సభ్యుడు కొత్తిరెడ్డి రామయ్యగారు ఢిల్లీనుంచి సందేశం పంపారు తెలజవాడ రామచంద్రారెడ్డి, ప్రకడ కోటయ్య అక్కిన ప్రకడ లక్ష్మీనారాయణ (రిటైర్డుచీఫ్ ఇంజనీరు) గారలు గూడా సందేశాలు పంపారు

దక్షిణాఫ్రికాలో అశాంతి ప్రజ్వలన

భారతదేశంపై ప్రధానమంత్రి మలాన్ ఆరోపణ

జోహాన్స్‌బర్గ్, నవంబరు 15' దక్షిణాఫ్రికాలో ప్రజ్వరిల్లిన అశాంతికి విదేశీయుల ప్రోత్సాహంవున్నదనే భావం ఇక్కడ ప్రబలంగా వుంది దక్షిణాఫ్రికాలో ప్రధాన మంత్రి డాక్టర్ డి నియల్ మలాన్ గతరాత్రి ఇక్కడ ప్రసంగిస్తూ కెన్యాలో మాదిరే దక్షిణాఫ్రికాలోనూ అరాచక చర్యలు ఒక పథకం ప్

క్రీడా రంగం

బొంబై క్రికెట్ టెస్టులో పాకిస్థాన్ జట్టు ఓటమి

రెండవ ఇన్నింగ్సులో ఒక వికెట్ గూడా నష్టపడకుండా ఇండియా గెలుపు

బొంబాయి, నవంబరు 16 పాకిస్థాన్ జట్టుకు, ఇండియా జట్టుకు బొంబాయిలో జరిగిన మూడవ క్రికెట్ టెస్టు పోటీలో, యివాళ (ఆఖరు రోజు) ఇండియా గెలిచింది నిన్న ఆట ముగింపు వేళకు, 4 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసిన పాకిస్థాన్ జట్టును, యీ మధ్యాహ్నం లంచి వేళకు మిగతా ఆరువికెట్లను, 66 పరుగులకు మాత్రమే, పడగొట్టి, లంచిఅనంతరం, అరగంటలో ఒక్క వికెట్టుగూడా నష్టపడకుండా 45 పరుగులు చేసి ఇండియాజట్టు యీ విజయాన్ని సాధించింది. విజానికి పాకిస్థాన్ ఇన్నింగ్స్ పరాజయం అయిఉండాల్సిందే గాని, నిన్న హనీఫ్‌మహమ్మద్, వకార్ హుస్సేన్ నైపుణ్యంవల్ల తప్పింపబడింది

స్కోరు వివరాలు

పాకిస్థాన్ జట్టు మొదటి ఇన్నింగ్సు 186 ఇండియా జట్టు మొదటి ఇన్నింగ్సు (4వ వికెట్లతో డిక్లేరు చేసినది) 387

పాకిస్థాన్ రెండవ ఇన్నింగ్సు

నజార్ అహమ్మద్	0
మహమ్మద్ హనీఫ్	96
వకార్ హుస్సేన్	65
ఇంతిజ్ అహమ్మద్	28
ఎ. హెచ్. కర్దార్	8
మహ్మద్ అహమ్మద్	9
వజీర్ మహమ్మద్	4
పజల్ మహమ్మద్	0
ఇస్రార్ అలీ	5
మహమ్మద్ హుస్సేన్ (అవుటు కాలేదు)	21
అమీర్ అలీ (పరుగెత్తుతూ అవుటైనాడు)	1
ఎక్స్ట్రాలు	10
మొత్తం	242

ఇండియా రెండవ ఇన్నింగ్సు

మంకడ్ (అవుటు కాలేదు)	35
అప్టే (అవుటు కాలేదు)	10

అంతర్జాతీయ కుస్తీ పోటీలు

మదరాసు, నవంబరు 16 నిన్న శ్రీ రాయపేట వై. యం. సి. ఏ. ఆవరణలో భారత ఛాంపియన్‌షిప్ అంతర్జాతీయ కుస్తీ పోటీలు రెండు జరిగాయి. మొదటి దానిలో ఆలీరిజాబే పాలస్తీన్ కెటో గోల్డు స్టీన్‌ను 6 కాంస్య పోటీలో నెగుర్కొని పాయింట్లమీద గెలిచాడు. ఆలీరిజాబే నియమాలకు విరుద్ధంగా చాలాసార్లు అక్రమంగా కొరకడం తలజుట్టులాగడం మొదలగు అక్రమ చర్యలను చేయగా ప్రజలు కేకలతో తమ ఆక్షేపణ తెలిపారు ఆర్లాఫ్ 4 వ రౌండులోను 6 వ రౌండులోను దారాసింగును రెండు చేతులతో కాగిటలో బిగించుకొని ఆయనను పడివేసి పాయింటును గెలుచుకొన్నాడు 6 వ రౌండు అంతంలో ఇరువురు సమాన ఉజ్జీలు అయినట్లు రెఫరీ ప్రకటించాడు

ఈ దినం సాయంత్రం జారాఫింగ్‌కును, కింగ్ కాంగ్‌కును సవాలుపోటీ ఏర్పాటు చేయబడియున్నది

ఆయుధ కర్మాగారాల పని వారి ఆటలపోటీలు

జబ్బల్‌పూరు నవంబరు 15. అఖిల భారతి ఆయుధోత్పత్తి ఫాక్టరీ పనివారల వ్యాయామక్రీడల పోటీలు నేడిక్కడ అత్యంత వైభవోపేతంగా ప్రారంభమైనవి పదమూడు ఫాక్టరీలకు చెందిన దాదాపు 90 మంది ఆటగాళ్ళు ఈ పోటీల్లో పాల్గొన్నారు

అఖిలభారత రైఫిల్ సంఘం

అఖిల భారత జాతీయ రైఫిల్ సంఘం అధ్యక్షుడుగా పార్లమెంటు స్పీకరు శ్రీ జి. వి. మావలంకర్ తిరిగి ఎన్నికైనారు. జాక్టర్ వి. పి. రాయ్, సర్దార్ సుర్జిత్ సింగ్, శంకర్ ప్రసాద్ గార్లు ఉపాధ్యక్షులుగా కె. జి. ప్రభు ప్రధాన కార్యదర్శిగా, హెచ్. యస్. సర్కార్ సహాయ కార్యదర్శిగా ఎన్నికైనారు తొమ్మండుగురు సభ్యులతో ఒక కార్యవర్గం కూడా ఏర్పడింది

డ్యురాండ్ ఫుట్‌బాల్

ఢిల్లీలో జరుగుతున్న డ్యురాండ్ ఫుట్‌బాల్ పోటీలో నేడు అలహాబాద్ జట్టును వోడించి "ఢిల్లీ ఫ్రీ స్కోరస్ జట్టు" క్వార్టరు ఫైనల్సుకు వచ్చింది ఢిల్లీజట్టు మూడు గోల్సు చేయగా అలహాబాదు జట్టు ఒక్క గోలైనా చేయలేదు మద్రాసు (బిమ్కో) జట్టుకు బెంగుళూరు (హిందూస్థాన్ ఎయిర్ (కోర్టు)జట్టుకు ఆట డ్రా అయింది ఏజట్టూ గోలు చేయలేదు

రామచంద్రరావు మెమోరియల్ క్రికెట్

హైద్రాబాద్‌లో జరుగుతున్న రామచంద్రరావు స్మారక పోటీలలో శనివారం మద్రాసు జూనియర్సు జట్టు తమ రెండవ ఇన్నింగ్సులో రెండవ రోజుఆట ముగిసే వేళకు ఒకవికెట్ నష్టానికి 61 పరుగులు చేసింది హైదరాబాద్ జట్టు మొదటి ఇన్నింగ్సు 182 పరుగులకే పూర్తి అయింది ఇందులో ఎ. ఆర్. ప్రేమ్ 48, నాసీర్ 43 పరుగులు చేశారు మద్రాసు జట్టు మొదటి ఇన్నింగ్సు 806.

బౌలింగ్‌లో, బాటింగులో మన్కడ్ ప్రతిభ

బొంబాయిలో పాకిస్థాన్-ఇండియా జట్టుకు జరుగుతున్న మూడవ టెస్టు ఆటలో మన్కడ్ (ఇండియా) ప్రపంచ క్రికెట్‌లో అగ్రస్థానాన్ని సంపాదించాడు శనివారం ఆటలో వి. మన్కడ్-పాకిస్థాన్ బాట్స్‌మన్ వజీర్ హుస్సేన్‌ను అవుటు చేయడంతో టెస్టు క్రికెట్‌లోనూ మొత్తం క్రికెట్‌లోనూ మన్కడ్ ఆడుతున్న 31 వ టెస్టు ఆట ఇది ఈ టెస్టు ఆటలో మన్కడ్ ఇప్పటికి 1119 పరుగులు చేసి 100 వికెట్లు తీసుకున్నారు ఇదివరలో ఇట్టి స్థానాన్ని ఆస్ట్రేలియా ఆటగాడు యం. ఎ. నోబుల్ సంపాదించాడు అయితే ఆయనకు ఈ గౌరవం 27 వ టెస్టు ఆటకు గాని రాలేదు పరుగులు చేయడంలోను, ఎదురుపడుతుంది వికెటను తీసుకోవడంలోనూ ఇంతటి ప్రతిభ చూపిన క్రికెటర్లు ఇప్పటికి నల్గురే నల్గురు

అమృతసర్‌లో జరుగుతున్న అంతర్విశ్వవిద్యాలయ వాలీబాల్ చాంపియన్ షిప్ పోటీ ఫైనల్సులో పంజాబ్ జట్టు అన్నామలైజట్టును వోడించి "చాంపియన్ షిప్" సంపాదించింది

జర్మనీ-ఇజ్రేల్ ఒడంబడిక

టోకియో, నవంబరు 15 ఇజ్రేల్ పశ్చిమ జర్మనీ ప్రతినిధులు ఈ ముగ్ధ్యతీయారుచేసిన నష్టపరిహార ఒడంబడికను పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఆమోదించే టట్లయితే, పశ్చిమ జర్మనీతో తాము అర్థిక సంబంధాలను తెగతెంపులు చెసుకోవటం వగైరా ప్రతిక్రియలకు దిగవలసి వుంటుందని హెచ్చరిక చేస్తూ అరబ్ లీగు రాజకీయసంఘం నేటిరాత్రి జర్మన్ ప్రభుత్వానికి ఒక సందేశంపంపింది

ఈ ఒడంబడికవల్ల అరబ్ రాజ్యాలకుకలగవలసినలాభాలను ఈజిప్టుప్రధాన మంత్రి నజీబ్ కైరోలోని జర్మన్ రాయబారికి వివరించారనీ, ఈ విషయమై అరబ్ రాజ్యాలతో సంప్రతింపులజరిపే నిమిత్తం జర్మనీనుంచి త్వరలో కే రాయబారివర్గం బయలుదేరి రావచ్చుననీ, నేటిరాత్రి యిక్కడ ప్రకటించబడింది పశ్చిమ జర్మనీ ప్రభుత్వం అరబ్ రాజ్యాల రాజధానులకు త్వరలో నే రాయబార వర్గాలను పంపబోతున్నట్లు బాన్‌లోకూడా నేటిరాత్రి అధికారికత్వా వెల్లడి చేయబడింది

ఓటర్ల జాబితాల ప్రకటన

మద్రాసు, నవంబరు 15 మద్రాసు శాసనసభయొక్క నియోజకవర్గాలకు, సువర్యాప్తంలోని ప్రజాసభ నియోజకవర్గాలకు (మద్రాసు నగరం, పరిసర ప్రాంతాలు, నెల్లూరునినిసిపాలిటీలు, ప్రాక్టిప్ ప్రాంతాలు, జిల్లాలోని కొన్ని నిర్దిష్ట అసెంబ్లి నియోజకవర్గాలు మినహా) సంబంధించిన ప్రాథమిక ఎన్నికల జాబితాలు ఇప్పుడు ప్రకటింపబడుచున్నవి పునర్విభజనల ప్రాథమిక జాబితాలు తయారీకోసం ఇంటింట పరిశీలన జరుపబడుతున్న పైమినహాయింపబడిన ప్రాంతాల్లో ప్రాథమిక జాబితాలు తర్వాత ప్రకటింపబడుతవి. ఇందునురించిన ప్రకటన యధావిధిగ తెల్పబడుతుంది

చట్టాన్ననుసరించి, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల ఆఫీసుల్లో అంటే నియోజకవర్గంలోనీ, పూనిలేక అధికప్రాంతంపై అజమాయిషీలో ఉన్న తహసీల్దార్ లేక డిప్యూటితహసీల్దార్ ఆఫీసుల్లో ప్రకటన ప్రకటింపబడుతుంది స్థానిక యూనిట్లకు ప్రత్యేకంగా, అంటే ప్రతి గ్రామానికి, మైనరు పంచాయితీకి, ఇతర ప్రాంతాల్లోని ప్రతి నిర్దిష్టస్థానానికి లేదా ఖండానికి ఎన్నికలజాబితాలు తయారు చేయబడినవి. ప్రతి స్థానిక యూనిట్టుకు చెందిన జాబితాల్లో అయూనిట్టులోని ఒకపబ్లిక్ బిల్డింగుకు తగిలించబడుతవి రిజిస్ట్రేషన్‌శాఖ ఆఫీసు, పోలీసుస్టేషన్, ఆస్థానిక యూనిట్టు పై అజమాయిషీఉన్న స్థానానికి అధికార సంస్థ (అలాంటి సంస్థ ఉంటే) యొక్క ఆఫీసు, వీటిలోనూ ప్రకటింపబడుతవి.

2 ఇదివరకు జాబితాల్లో పేర్లు చేర్చబడని అర్హులైనవారు తమ అర్హతలను తెల్పుటకో పేందుకు జాబితాలోని ఏవ్యక్తియొక్క పేరు గురించి వారి, లేక జాబితాలోని ఏఅంశంలోని ఏ విషయం గురించిగాని అభ్యంతరాలు సూచించడానికి ఈ ఎన్నికజాబితాలు ఇప్పుడు ప్రకటింపబడుతున్నవి. 1952 మార్చి 1 వ తేదీన 21 ఏళ్ళకు తక్కువ వయస్సు లేనివారు ఆడ,మగ ఎవరైనా పరి 1951 క్యాలెండరు సంవత్సరంలో 180 రోజులకు తక్కువకాకుండా ఆ స్థానికప్రాంతంలో నివసించి- లేదా ఒక నివాసగృహాన్ని స్వంతంగాపొందియుండి, లేక బ్యాధనంలో ఉంచుకొనియుండిఉంటే ఎన్నికల జాబితాల్లో పేర్లు చేర్చించుకోటానికి అర్హులవుతరు భారతీయపౌరులు కానట్టి వారు, మతి సరిగాలేనివారు, తగిన కోర్టులే అట్టివిధంగా ప్రకటించబడిన వారు, ఎన్నికల సందర్భంలో ఎట్టి అవినీతిక శాసనవిరుద్ధ వర్తన వల్ల ఓటింగు అర్హత తొలగింగజడిన వారు ఓటరుగా రిజిస్టరు కాబడుటకు అర్హులు కారు.

3 అభ్యంతరాలు, రిజిస్ట్రేషన్ కోరే దరఖాస్తులు అన్ను ఫారంలో దాఖలు చేయబడాలి ఈఫారాలను ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసర్లనుంచి, గ్రామాధ్యాక్షుల నుండి, ఫర్కా రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లనుండి, మేజరు పంచాయితీల, కంటోన్‌మెంట్ లోనుండి, ఓలోని స్థానిక ఎక్సిక్యూటివ్ అధికారులనుండి, మ్యునిసిపాలిటీలకమీషనర్లనుండి ఉచితంగా పొందవచ్చును ఎన్నికల జాబితాలో పేరు చేరిపించుకోడానికి 6 వ ఫారాన్ని ఉపయోగించాలి అభ్యంతరాలకు 5 వ ఫారాన్ని పేర్లు చేర్పించదలచుకొనేవారు అభ్యంతరాలు తెల్పేవారు తమతమ ఫారాల్లోని భాగాలన్నిటినీ పూర్తిచేయాలి రిజిస్ట్రేషన్ దరఖాస్తులు, సంబంధించిన సవరణ అధికారికి 'ఎడ్రస్' చేయాలి అఅధికారికి లేదా ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసరుకు లేదా పైపేర్కొన్న ఆఫీసర్లకు ఇవ్వవచ్చు లేదా పోస్టులో పంపవచ్చు జిల్లాలోని పి. న్యూడి. పి. జ. పర్ ఆఫీసు సవరణాధికారి రిజిస్ట్రేషన్ కోరే ప్రకటన దరఖాస్తుదారు సంతకం చేయాలి లేదా అతను లిఖితపూర్వకంగా అధికారమిచ్చిన అతని ఏజంటైనా సంతకం చేయాలి పోస్టులో పంపితేతప్ప లేకపోతే ఆ దరఖాస్తు దరఖాస్తుదారు గాక లేదా అతని ఏజంటు స్వయంగా ఇవ్వాలి ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసర ఆఫీసులో ప్రాథమిక ఎన్నికల జాబితా ప్రకటించబడిన తర్వాత 21 రోజుల్లోపల అభ్యంతరాలు, దరఖాస్తులపైనెప్పిన ఆఫీసర్లకు చేరాలి ఆఖరురోజు ఆదివారమైతే తక్కె తెలవురోజు అయితే, తర్వాతపని రోజు అభ్యంతరాలను, దరఖాస్తులను దాఖలు చేయటానికి ఆఖరిరోజుగా భావింపబడుతుంది అభ్యంతరంలేదా దరఖాస్తు పంపబడితే, సవరణాధికారికి మరియు ఇతర అధికారులకు చెందిన వివరాలు ప్రాథమిక జాబితాతోపాటు ప్రకటింపబడే నోటీసులో నిర్దేశింపబడుతవి. నిర్దేశింపబడిన తేదీ తరువాత అందజేయబడే అభ్యంతరాలు, దరఖాస్తులు త్రోసి పుచ్చబడుతవి. అభ్యంతరం తెలిపే వ్యక్తి ఎన్నికల రిజిస్ట్రేషన్ ప్రాంతంలో ఓటరుగా ఉండితీరాలి ఒక స్థానిక యూనిట్టునుంచి మరొక యూనిట్టు జాబితాకు తన పేరు మార్పించ దలచుకొనే వ్యక్తి మొదటి జాబితాలో-ఉన్న తన పేరును అభ్యంతరం (5 వ ఫారం) నూంచి చాలి రెండవ జాబితాలో తన పేరు చేర్పించేటందుకుగాను ప్రత్యేక దరఖాస్తును (6 వ ఫారం) దాఖలు చేయాలి. 6 వ ఫారంలోని ప్రకటనలో మొదటజాబితాలోంచి తన పేరును తొలగించవలసిందిగా దాఖలు చెసుకున్నట్టు ఖచ్చితంగా తెల్పాలి రెండవ జాబితాలో పేరు చేర్పించుకోటానికిగాను దరఖాస్తును దాఖలు చేయటంవల్ల, పేరుతొలగింపును కోరుతున్నట్టు 6 వ ఫారంలో ఖచ్చితంగా తెల్పాలి

జాబితాలోని అంశాలను గురించిన సవరణ పనియందులో అంటే తండ్రిలేక భర్తపేర్ల గురించిన తప్పుసమాచారం అక్షరాల తప్పు, అచ్చుతప్పు, ఇతర క్రమతప్పులు వీటి సవరణవిషయంలో ఉత్తరంద్వారా ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులకు తెల్పితేచాలు

4. సవరణాధికారులు నిర్దిష్టప్రకారం విచారణలు జరుపుతారు ప్రతి సవరణాధికారి ప్రతి మ్యునిసిపాలిటీలోను, తాలూకా, సబ్‌తాలూకా ప్రధాన కార్యాలయాల్లోనూ, పి. జి. ఇతర కేంద్రాల్లోనూ విచారణ జరుపుతారు. ఆయా పందర్భాలబట్టి గ్రామాధ్యాయుల సమక్షంలో లేదా స్థానిక సంస్థల పన్ను వసూలు సిబ్బంది సమక్షంలో ప్రతి దరఖాస్తు, అభ్యంతరం గురించి సవరణగురించి విచారణను జరుపుతాడు దరఖాస్తుదార్లు, అభ్యంతరదార్లు తమసాక్ష్యంతో హాజరవాలి

5 దరఖాస్తులపై, అభ్యంతరాలపై సవరణాధికారుచేసే తీర్పుల కనుగుణంగా సవరణల ఆఖరి జాబితాలు తయారుచేయబడి, ఎన్నికల జాబితాలు ఆఖరిసారి ప్రచురింపబడుతై అట్టిప్రచురణ అనంతరం, సవరింపబడిన జాబితాలు వెంటనే అమలులోకి వస్తయి.

6 ఆఖరి జాబితాలు పూర్తిగాను, నిర్దుష్టంగాను తయారు కావటానికి వీలుగా, పేర్లు చేర్చుకోవాలి జాబితాల్లో పేర్లు తొలగించుకోటానికి సకాలంలో దరఖాస్తులు పెట్టుకోవలసిందిగ ప్రభుత్వం గౌరవప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది రాజకీయ పక్షాలు, ప్రజాసంస్థల కార్యకర్తలు ఈ సందర్భంలో ఎట్టి సహాయం చేయదలచుకున్నా, ఆఫీసర్లు అట్టి సహాయానికి కృతజ్ఞతతో స్వాగతిస్తారు

కాశ్మీరు మంత్రి రాజీనామా

లాహోరు, నవంబరు 15 ఆజాద్ కాశ్మీరు వ్యవసాయ మంత్రియైన సర్దార్ అబ్దుల్ కయూంఖాన్ గారు వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా పెట్టవలసి ఇక్కడికి వచ్చిన వర్తమానం తెలుపుతున్నది యీ రాజీనామాను ఆజాద్ కాశ్మీరు ప్రభుత్వపు అధ్యక్షుడు అంగీకరించినట్లు కూడ ఆ వార్త తెల్పుతున్నది

కాజ, చల్లపల్లి పీర్కాల గీతపనివారల సభ

నుల్లంపల్లి, నవంబరు 13 దివితాలూకా, కాజ, చల్లపల్లి పీర్కాల మాజీ కల్లుగీతపనివారల సమావేశము యిటీవల యీ గ్రామములో కృష్ణా జిల్లా మాజీ కల్లుగీత పనివారల సంఘ అధ్యక్షులు శ్రీ అంకం వెంకటపతిగారి అధ్యక్షతన జరిగినది సంఘకార్యదర్శి శ్రీ నారగం సూర్యచంద్రరావుగారు కూడ పాల్గొన్నారు

విఫలమైన నిషేధపాన నిషేదచట్టమును, రద్దుచేయవలసినదనీ వృత్తులు కోల్పోవుటచే జీవనముకొరకు, పారాయికొచ్చి, పట్టుబడి జైలుకు పంపబడి నకల్లుగీత పనివారలను విడుదల చేయవలసినదనీ, జాడి, ఈతచెట్లనుండి తీసిన "నీరా" జిల్లాలో అన్నిచోట్ల విరివిగా యివ్వవలసినది నీ, ప్రభుత్వమునకోరుతూ తీర్మానించారు తాలూకా కమిటికి, ఈ రెండు పీర్కాలనుండి వుయ్యాల కోటేశ్వరరావు కాసాని రామస్వామికొనకళ్ళ రామస్వామిగార్లను ఎన్నుకొనుచూ, యింకా ముగ్గురును ఎన్నుకొనుటకు తాలూకా సభ్యులకు అధికారమిచ్చుచూ తీర్మానించబడెను మల్లంపల్లి గ్రామస్థులు చందాలు వ్రోగుచేసి ఇచ్చిన రు 50 లలో, మీటింగు ఏర్పాటుకు అయిన రు 15 లు ఖర్చుపోను మిగిలిన 35 లు జిల్లా సంఘానికి ఇచ్చిరి

ఆ రాత్రి 8 గంటలకు బహిరంగసభ జరిగెను సభాధ్యక్షుడు సంఘ నిర్మాణమునుగురించి, మొదటనుండి ఉన్న గౌడ సంఘమును, మాజీకల్లు గీతపనివారల సంఘమును గూర్చి, సూర్యచంద్రరావుగారు కూట్లాడుచూ, సుద్దివిని షేధచట్టం విఫలమైనది కాబట్టి చట్టు వీడి మద్యపాన నిషేదచట్టమురద్దు చేయవలసినది గాన, దానిని బలపరచి ప్రజలు తమ పూర్తి సహకారం ఇవ్వవలసినదిగా విజ్ఞప్తిచేశారు. (ఒ. వి)

రాష్ట్ర ఆహార పరిస్థితి: ప్రభుత్వ సమీక్ష

మదరాసు, నవంబరు 15 అక్టోబరు మొదటి మూడవారానికి సంబంధించిన రాష్ట్ర ఆహార పరిస్థితి గురించి ప్రభుత్వం ప్రకటించింది

వర్షపాతం: ఈ మాసార్థం మొదటి భాగంలో గుంటూరు, కడప, నెల్లూరు దక్షిణఆర్కాటు, ఉత్తర ఆర్కాటు, తంజావూరు, దక్షిణ కన్నడజిల్లాల్లో వర్షాలు పల్లగావడినవి. శ్రీకాకుళం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, కృష్ణా, కర్నూలు, పుదుకోటడివిజన్, చిత్తూరుజిల్లాల్లో బాగా పడినవి తూర్పుగోదావరి, బళ్లారి, అనంతపురం, సెంగల్పట్టు, సేలం, కోయంబత్తూరు, తిరుచిరపల్లి, మధురై, రామనాధపురం, తిరునల్వేలి, మలబారు, నీలగిరిజిల్లాల్లో ఓమాదిరిగానూ, మద్రాసు జిల్లాలో పుష్కలంగానూ కురిసినవి మాసార్థం రెండవభాగంలో పుదుకోటడివిజనులో పల్లగానూ, కర్నూలు, దక్షిణఆర్కాటు, తిరునల్వేలిజిల్లాల్లో బాగానూ గుంటూరు, అనంతపురం, కడప, నెల్లూరు, చిత్తూరు, ఉత్తర ఆర్కాటు, సేలం, కోయంబత్తూరు, తిరుచిరపల్లి, తంజావూరు, మధురై జిల్లాల్లో ఓమాదిరిగానూ, పశ్చిమగోదావరి, కృష్ణా, నెల్లూరు, నీలగిరిజిల్లాల్లో ఎక్కువగానూ, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, మలబారు జిల్లాలో బాగా ఎక్కువగనూ వర్షాలు కురిసినవి. శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, కృష్ణా, మలబారు, నీలగిరిజిల్లాల్లో మినహా, మిగతా జిల్లాల్లో నీటిసరఫరా పుష్కలంగా లేదు. పైర్లు తూర్పు గోదావరి, కృష్ణా, నీలగిరి జిల్లాల్లో చేలమీద పైర్లు బాగా వున్నవి మిగతాజిల్లాల్లో బాగాలేవు

పంటలు:- 1 వరి మలబారు, దక్షిణ కన్నడ జిల్లాల్లో మామూలు జోరుగా జరుగుతున్నవి. మలబారు, దక్షిణకన్నడ జిల్లాల్లో అంతర్వ్యాప్తంగా జరగనప్పటికి దిగుబడి బాగావుంది. పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, రామనాధపురం జిల్లాల్లో మామూలు జరగడం లేదు కడప, తిరునల్వేలి, ఉత్తర ఆర్కాటు, దక్షిణ ఆర్కాటు, తిరుచిరపల్లి, సేలం, నెల్లూరు, మధురైజిల్లాల్లో కూడ ఈ పంట మామూలు జరుగుతున్నవి నెల్లూరు లో అంతర్వ్యాప్తంగా మామూలు జరగడం లేదు తూర్పు గోదావరిజిల్లాలో కొన్ని ప్రాంతాల్లో నే జరుగుతున్నవి దిగుబడి మామూలుగా వుంది తంజావూరుజిల్లాలో పరకై పంట మామూలు ఆరంభమైనవి దుబుకుగామారుతున్నవి. దిగుబడి బాగానే వుంది 2 జొన్న:- శ్రీకాకుళం, గుంటూరు, కర్నూలు. మధురై, తిరుచిరపల్లి, అనంతపురం రామనాధపురం, తిరునల్వేలి, ఉత్తర ఆర్కాటు, సేలంజిల్లాల్లో పరిమితంగా మామూలు జరుగుతున్నవి. శ్రీకాకుళం, గుంటూరు కర్నూలు, మధురై తిరుచిరపల్లి జిల్లాల్లో దిగుబడిబాగా వుంది మిగతా జిల్లాల్లో దిగుబడి సుమారుగా వుంది 3 రాగులు:- దక్షిణఆర్కాటు, శ్రీకాకుళం, తిరునల్వేలి, మధురై, అనంతపురం, కోయంబత్తూరు, సెంగల్పటు, ఉత్తర ఆర్కాటు, తిరుచిరపల్లి, కడప జిల్లాల్లో పరిమితంగా మామూలు జరుగుతున్నవి. దక్షిణ ఆర్కాటు, శ్రీకాకుళం జిల్లాల్లో రాలుబడి బాగావుంది, మిగతా జిల్లాల్లో ఓమాదిరిగా వుంది. 4 గంటలు:- కర్నూలు, గుంటూరు, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, ఉత్తర ఆర్కాటు, కోయంబత్తూరు, రామనాధపురం, సేలం, దక్షిణఆర్కాటు, సెంగల్పట్టు, కడప, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ పంట మామూలు పరిమితంగా జరుగుతున్నవి కర్నూలు, గుంటూరు, తిరుచిరపల్లిజిల్లాల్లో రాలుబడి బాగావుంది శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాల్లో అంతిబాగా లేదు

బియ్యం:- తమసాకార్థంలో ఇతర రాష్ట్రాలనుంచి మన రాష్ట్రంలోనికి దిగుమతి బియ్యం 5,290 టన్నులు.

వెంకటగిరితాలూకాలో క్షామపరిస్థితులు

సహాయ కార్యక్రమాలు కొనసాగించాలనివిజ్ఞప్తి

పాదిలేటి వెంకటస్వామిరెడ్డి ఎం ఎల్ ఎ గారు ఇల్లా వ్రాస్తున్నారు గత మే నెలలో పుష్కలమైన వర్షము పురిసినది కాగువులకు రెండుమూడుసలు పొంగుదల నీరు వచ్చినది నుంచిబరవలు కల్గిన చెరువులక్రింద - కేనరి -వ్యవసాయపరి మొదలగు కొద్దికాలపు పరిపైర్లు సుమారు 1/15 భాగము సాగుచేయబడినది బావుల ఆధారముక్రింద సుమారు 1/10 భాగము రాగి, కంబు వగైరా మెట్టపైర్లు సాగుచేయబడినది. ఫసలీ ఆరంభములో సుభిక్షమూదకముగా కనబడినది అంగుసుబట్టి స్థానికాధికార్లు, జిల్లా అధికార్లు, వెంకటగిరి తాలూకాలో యీ ఫసలీలో పంటలు సక్రమముగా ఫలించగలవు అనునిశ్చయ కొనలదని భావించి క్రమంగా అనునిశ్చయ పనులు, పదుపొయములు అవసరము లేదని ప్రభుత్వమువారికి సిఫారుచేసి పూర్తిగా నిలుపుదల చేయించి వారు కాని చేటి పరిస్థితులు ఆశాభంగము కల్గించినవి గత సంవత్సరముకంటె దారుణపరిస్థితి లేర్పడు నేమో అను భీతియుకూడా కల్గుచున్నవి.

మేనెల తర్వాత కొలవర్షములులేక జూన్ నెలలో బాగయిన పరిపైర్లు కొన్ని గ్రామములలో దెబ్బతిన్నవి కొన్ని గ్రామములలో రాగి, కంబు వగైరా మెట్టపైర్లు దెబ్బతిన్నవి. మొత్తి మునిగడ అనుకున్నంత ఫలించలేదు. వెంకటగిరితాలూకా మెట్టప్రాంతము కేవలము వర్షాధారంమీద ఆధారపడిన చెరువునీటి పాజదల భూములు. కొన మూములాగా కడప్పరి, జాడిపంబా కగైరా తక్కువకాలం పంట కిత్తనములు అలవాటుగా వేస్తారు కాని యీ సంవత్సరం ఫసలీ అరంభములో సుభిక్షమూదకముగా వున్నందున చాలా భాగము (కొలగొలుపు) పైరు జాడి వారు ఋతువవసములు పొత్తిగా లేవు లోలకరిలాగా అద్భుతపట్ట మిక్కిలి కొద్దిపాటి వస్తువుపడినది. 1/20 భాగము చెరువులలోకూడా నీరులేదు తక్కిన చెరువులు పొత్తిగా యెండిపోయినవి పైర్లు సుల సుల మాడిపోవుచున్నవి కొంతభాగము మేపి వేసి వారు కూడాను అడవులలో పచ్చిక కూడా యెండిపోయినవి. అయితే గత సంవత్సరములగ యిప్పటివరకు మాత్రము మంచినీటి కరువుమాత్రము లేదు. కాని మొత్తముమీద పరిస్థితులు అతి కారణముగనున్నవి. ఈ దృశ్యము అక్టోబరు నెల తే 26, 27 దుల లో వెంకటగిరి తాలూకా పర్యటనసందర్భంలో పబ్లిక్ వర్కసు కాళ్ళ మాత్యులు గౌ॥ శ్రీ యస్. రంగారెడ్డిగారుకూడా స్వయముగా చూచివున్నారు కొన పరిస్థితులు చక్కబడువరకు ప్రభుత్వమువారు తమనివారణకార్యాలు కొనసాగించుటకుకనీసధర్మము మొత్తంమీద కూలీలకు వీటివసతులు మరమ్మతులు చేయడము వగైరాపనులు కల్పించియూ, వ్యవసాయదారులకు తక్కువబిలోన్సు వగైరాలు యిప్పించుటద్వారాను, పశువులకు యితర తమ్మప్రాంతములలో పరి అన్ని అడవులలోను ఉచితంగా పశువులు మేయడానికి వసతులు కల్పించుటద్వారా నున్న తాలూకాప్రజలకు సాయప వలసిందిగా ప్రభుత్వమువారికి విజ్ఞప్తి చేయుచున్నాను.

కృష్ణాజిల్లా హిందీ ప్రచారక మండలి

నూజివీడు, నవంబరు 14. కృష్ణా జిల్లా హిందీ ప్రచారక మండలి పర్యవేక్షణ యీటీవల నుజివీడు మ్యునిసిపల్ మిడిల్ స్కూలులో జరిగినది. మండలి కార్యదర్శి పదివికి పోటూరి ఉమామహేశ్వరరావుగారు యిచ్చిన రాజీనామాను అంగీకరించి, గొల్లపల్లి హైస్కూలు హిందీ ఉపాధ్యాయులు కొత్త వెంకటేశ్వరరావుగారిని కార్యదర్శిగా ఎన్నుకొన్నారు. మండలి వార్షిక సమావేశాన్ని జరుపుటకు కావలసిన డబ్బు పోగుచేసే నిమిత్తం ఒక ప్రాంతీయ కమిటిని యేర్పరుచారు (స్వ. వి)

వెంకటగిరి, నవంబరు 14 తాలూకా చేనేతకార్మికుల కాంగ్రెసు కార్యవర్గమునకు యీ దినవారాన ఎన్నికైనవారు శ్రీయుతులు భోగాబాలాజీ, భోగా వెన్నకేశవులు, శ్రీరాం పెద్దసుబ్బయ్య, గొడా రామయ్య, సిద్ధి రాఘవయ్య, గెంజి శేషయ్య, ఆకెం సుబ్బరాయుడు, వీరా సిద్దయ్య, మలపతి వెంకటసుబ్బయ్య, పసుమర్తి గోపాలయ్య, చింతం జయరామయ్య, బోడిదర్ల వెంకయ్య, కోట వెంకటసుబ్బయ్య, పేరలశెట్టి సుబ్బాచారి, కాకా వెంకటసుబ్బయ్య, అడుపుల వీరాస్వామి

రేడియో

నవంబర్ 18, మంగళవారము

విజయవాడ

ఉ॥ 7 తెలుగులో వా॥, 7-15 ముదరాసు (బి) వరె, 7-30 మద్రాసు వరె 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మ్యూజిక్ పాఠశాలా విద్యార్థులకు హిందీపాఠము, 1 ముదరాసు (ఎ) వరె, 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగులో వా॥ 2 మద్రాసు (బి) వరె, 3-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, సా॥ 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, 5 వి కథల, 5-50 గరికపెళ్ళి శ్రీ మహాలక్ష్మి వరయొలిక్, 6-10 స్థానిక ప్రకటనలు, 6-15 సంగీత శిక్షణ, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7 తెలుగులో వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 గీతిమంజరి, 7-45 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా, 8 కథల, 8-30 గరికపెళ్ళ శ్రీరామమూర్తి వరయొలిక్, 9 ఆంగ్లమున వా॥, 9-15 మాలల తీరు, ప్రసంగము.

మద్రాసు (ఎ)

ఉ॥ 7-0 స్వకతం, 7-30 టి యస్ కృష్ణమూర్తి భాగవతర్, 8-0 ఆంగ్లమున వా॥ మ॥ 1-0 హిందీ

ఆంధ్రప్రతిక, పోరు నవంబరు 17, 8

మండలి, 1-30 గీతిమంజరి, 1-40 హిందీలో వార్తలు, 1-50 గానమంజరి 2-10 మద్రాసు (బి) వరె సా॥ 4-30 పాశ్చాత్యసంగీతము, 5-30 వి. ఎల్. వెంకటరత్నం యొలిన్, వి. యల్. జానకిరామ్ వీణ, 6-0 ఆంగ్లమున వార్తలు, 6-10 స్థానిక ప్రకటనలు, 6-20 వి. యస్ శాస్త్రులు, 7-0 కమలాకృష్ణమూర్తి, 7-40 భజన్, 7-45 తిరుచి వరె, 9-0 ఆంగ్లమున వార్తలు, 9-15 హిందీ పాఠము, 9-30 మద్రాస

ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టరుపైనా నల్గురు జవానుల పైనా కేసు

అమలాపురం, నవంబరు 14: కోడ పనపర్రు ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ మోటూరి వెంకట్రావు మరి నల్గురు ప్రొహిబిషన్ జవానులు కోడ కుర్రు స్టేషన్‌లో 2-11-52 నే ఉదయం తెనను కొట్టి గాయపరచినట్లు, యిదివరలో ప్రొహిబిషన్ జవానుగా పనిచేసిన కుప్పాల వెంట్రావు అనువతను యీరోజే అమలాపురం మేజిస్ట్రేటు కోర్టులో ఇం. పి. కో. 323, 147, 330, 342 సెక్షన్‌ల క్రింద ఛార్జీదాఖలు చేశాడు. సబ్ ఇన్‌స్పెక్టరు గారు, ఛీర్యాది వెంకట్రావు ప్యాలేసం లో పారా ఉన్నట్లు, అతనిని 2-11-52 నే అరెస్టు చేసినట్లు తెలుపుతూ, ఒక కేసు పెట్టారు. ఈ కేసు సందర్భంలో 3-11-52 న పదరుకు ప్పాల వెంకట్రావును రిమాండు నిమిత్తం కోర్టుకు పంపగా కోర్టు వారు జామీను యిచ్చారు. జామీను మీద విడుదల అనంతరం డాక్టరు గారు కుప్పా వెంకట్రావును పరీక్షించి ఒంటిపై 14 గాయాలున్నట్లు ధృవపత్రం యిచ్చారు.

ఈ పైరెండు కేసులలో మొదటికేసు (కుప్పాల వెంకట్రావు పెట్టినది) వాయిదా వాడు అవగా 12-11-52 న ముద్దాయిలు హాజరు కావలసి ఉండగా 22-11-52 తేదీకి వాయిదా వేశారు ఛీర్యాది తరపున న్యాయవాదులు బి. ఎన్. శాస్త్రి పరిపెల్ల సూర్యనారాయణ, వేదునూరి జగన్నాథరావు గూడూరు రంగారావు కూచిమంచి గౌరీశంకరంగారలు పనిచేస్తున్నారు. (స్వ. వి.)

అనకాపల్లిలో 3 వేల బీదలకు అన్నదానం

అనకాపల్లి, నవంబరు 14: క్రితం పోమవారం ఉదయం గవరపాలెం గంగరాజవిస్టేటు కూడలిలో 14 బస్తాల బియ్యంతో 3 వేలమంది భిక్షుకులకు అన్నప్రదానం చేయబడింది. కొణతాల అప్పలస్వామిగారి ధనసహాయం, బుద్ధ సన్యాసి నాయుడుగారి ఔదార్యం, ఆడాల చినసూరయ్యగారి ప్రోత్సాహం యిందుకు కారణం. (స్వ. వి.)

చిత్తూరులో 1000 మంది బీదలకు అన్నప్రదానం

చిత్తూరు, నవంబర్ 13 ఈపట్నంలో సుప్రసిద్ధ షరాబు వర్తకులైన శ్రీ చిలుముత్తూరు కుప్పయ్యశ్రేష్ఠిగారు నిన్నటి దినం తమ మధ్యబ్బులూర్తి మహోత్సవ సందర్భమున సుమారు 1000, మంది బీదలకు సమృద్ధిగా అన్నప్రదానం చేశారు.

ఈ క్షామకాలంలో శ్రీ శెట్టిగారి అన్నదానం ప్రశంసాపాత్రమైనది. (స్వ. వి.)

అక్టోబరు స్కూలుఫైనలు పరీక్షఫలితాలు పత్రికలద్వారా ప్రకటించాలని అభ్యర్థన

విజయవాడ, నవంబరు 11 ఆంధ్ర లాప్రాక్టిషనర్స్ అసోసియేషన్ అధ్యాపక సంఘ కార్యవర్గంవారు నిన్న యిక్కడ సమావేశమై అక్టోబరులో జరిగిన స్కూలుఫైనలు పరీక్షా ఫలితాలను కనీసం డిశెంబరు 15 వ తేదీనాటికైనా పత్రికలద్వారా ప్రకటించ వలసినదని మద్రాసు స్కూలుఫైనలు బోర్డువారిని కోరుతూ తీర్మానించారు. (స్వ. వి.)

బలహీనమా?

కోలు కొనుటకు సేవించండి

ఆల్బో-సాంగు

మూడు విధముల గుణమిచ్చు అద్భుతమైన టానికు

- రక్తమును అభివృద్ధి పరుచును
- అద్భుతమయిన శక్తి నిచ్చును
- ఆకలి దక్కపరచును

"ఆల్బో-సాంగ్" పిల్లలకు, పెద్దలకు, అనుదినాహారమునకు 'శ్రేష్ఠమైన తువలము'

PRICE
Rs 1/2/-
" 3/-
" 7/-

J. & J. DeChane
RESIDENCY ROAD
HYDERABAD-DECCAN

Edited Printed & Published by Sambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Chetty Street Madras.

భారత-సేవక సమాజం

ప. కృష్ణా కార్యవర్గ సభ్యులు

ఏలూరు, నవంబరు 13. భారత సేవక సమాజ ఆంధ్రశాఖ సమావేశకర్త శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు ఈ క్రిందివారిని భారతసేవక సమాజ ప. కృష్ణాశాఖ కార్యవర్గంగా నియమించారు.

శ్రీ దేవులపల్లి విశ్వనాథం, శ్రీ గోపరాజు రామచంద్రరాజు, ఎర్నేని సుబ్రహ్మణ్యం, శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య, శ్రీమతి ఈడ్పుగంటి రత్నమాంబ, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య, శ్రీమతి రాజ్యం నిన్నాగార్లు

చిత్తూరుజిల్లా సమావేశకర్త నియామకం

శ్రీ ఎస్. ఏ. చంగల్వరాయన్ గారిని చిత్తూరు జిల్లాశాఖ సమావేశకర్తగా నియమించారు

ఏలూరులో బహిరంగసభ

భారత సేవక సమాజ ఆశయముల ఉద్దేశ్యములు వివరించే నిమిత్తం గత సాయంకాలం, ఏలూరు కోఆపరేటివు సెంట్రలు బ్యాంకు ఆవరణలో శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు సమాజపు ఆదర్శాలను గురించి, ఆశయాలనుగురించి వివరంగా తెల్పుతూ, ప్రస్తుతం నిర్వహింపబడే కమ్యూనిటీ ప్రాజెక్టులు, భారతదేశపు పంచవర్ష ప్రణాళిక ఏలా అమలుజరుగుతుందో తెలుసుకు నేందు సమూనా పరిశోధనలని అన్నారు

తరువాత ప. కృష్ణాజిల్లా సమావేశకర్తగా శ్రీ ఎం. ఆర్ అప్పారావు ఎం. ఎల్. ఏ గారుకూడా ఉపన్యసించారు. శ్రీ భోగరాజు బుచ్చిరామయ్యగారివందన సమర్పణతో సభముగిసింది

ఈ ఉదయం శ్రీ సత్యనారాయణగారు ఏలూరు పర్ రామలింగారెడ్డి కళాశాలలో విద్యార్థులసభలో ఉపన్యసించారు. (స్వ. వి.)

అఖిలభారత దివ్యజీవన మహాసభలు

రాజమండ్రి, నవంబరు 14 దివ్యజీవన సంఘ స్థాపకాధ్యక్షులైన, స్వామి శివానంద సరస్వతుల అనుజ్ఞ ప్రకారము, అఖిలభారత దివ్య జీవన మహాసభలు, రాజమహేంద్రవరములో, సంక్రాంతి తో జులలో (10, 11, 12 జనవరి 1953) శ్రీ స్వామి శుద్ధానంద భారతి స్వాములు (పురుచ్చేరి) వారి అధ్యక్షతన జరుపుటకు గాను యేర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి శ్రీ అవసరాల రామారావుగారు అధ్యక్షులుగా, శ్రీ న్యాయపతి వెంకటేశ్వర రావుగారు కార్యదర్శిగా ఆహ్వానసంఘ మేర్పడింది

ఉంగుటూరు హైస్కూలుకు భూదానం

ఉంగుటూరు, నవంబరు 12: ఈ గ్రామ హైస్కూలు కమిటీ సమావేశం యీ 8 వ తేదీన కెతినీడి భద్రయ్యగారి అధ్యక్షతన జరిగినది సుంకచిల్లి వెంకటసుబ్బారాయుడుగారి సోదరుడు దొరన్న చౌదరిగారలు, హైస్కూలుకు తమ తండ్రిగారగు వెంకటకృష్ణ పర్వతాలుగారి పేరు పెట్టే యెడల, ప్రస్తుతం హైస్కూలు పాకలు వేసి ఉన్న 3 ఎకరాల భూమిని ఉచితముగా యిచ్చుటకు సమావేశంలో వాగ్దానం చేశారు. తరువాత హైస్కూలు కమిటీ కార్యవర్గమునకు యీ దిగువ వారు ఎన్నికైనారు. సుంకచిల్లి వెంకట సుబ్బారావు (అధ్యక్షులు) కొండ్రెడ్డి బుల్లిస్వామి (ఉపాధ్యక్షుడు) కెతినీడి భద్రయ్య (ప్రధాన కార్యదర్శి) తల్లా ప్రగడ దుర్గాప్రసాదస్వామి చిన్నీరా. వ ప్రసాదమూర్తిరాజు (ప్రధాన సహాయకులు).

రాజకీయ బాధితులకు భూప్రదానం

మదరాసు, నవంబరు 14: గుంటూరు తాలూకా, శాఖమూరుగ్రామంలో రాజకీయ బాధితులకు పోరంబోకు చెర్వు, చెర్వుస్థలము దఖలును రద్దుచేసి ఆ గ్రామ ప్రజలకు మంచి నీటికి కష్టములేకుండా చేయవలసిందని శ్రీ అమృతరావుగారు వ్రాస్తున్నారు.

"ఈ చెర్వు గ్రామ ప్రజలకు ఎంతో అవసరమని చెప్పి 1911 లో హరిజనులు దరఖాస్తు పెట్టుకోగా నిరాకరించి ఇప్పుడు ఈ చెర్వును రాజకీయ బాధితులకు ఇచ్చుటవలన గ్రామ ప్రజలు త్రాగేందుకు నీరులేక, పశువులకు నిల్చుట్టకు స్థలములేక ప్రజలు నానాబాధలు పడుతున్నారు గ్రామ ప్రజలు పై అధికారులకు ఎన్నో అర్జీలు పెట్టుకున్నారు కనుక ప్రభుత్వం ప్రజల మొరను ఆలకించగలదని ఆశిస్తున్నాను" అని శ్రీ అమృతరావు తెలుపుతున్నారు.

చోరీ అనుమానంపై భీమవరం రైలులో ఒకని అరెస్టు

భీమవరం, నవంబరు 13 ఇక్కడి రైల్వే పోలీసు కానిస్టేబుల్ శ్రీ కె. గోవిందరావు మంగళవారం రాత్రి రైలు బండిలో సీతాపతి అను ఒక ఆసామిని అనుమానంపై సోదాచేయగా 6000/- లు విలువచేయు 300 తులముల జండిపళ్లెం వగైరా దొరికినది ఈ వస్తువులు రాయిపాడులో జరిగిన చోరీకి సంబంధించినట్లుగా, అతను చెప్పినట్లు తెలుస్తున్నది జండిపళ్ళెంపై కో| నీ| భా| అను పొడి అక్షరాలు వున్నవట. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

విశాఖజిల్లా లేఖ:

తోజంగిలోయలో వ్యవసాయ ప్రణాళిక అవశ్యకత - విశాఖపట్నం పాలసరఫరా కేంద్రం క్షీణస్థితి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

చింతపల్లితాలూకా తోజంగిలోయలో వ్యవసాయమునకు పనికివచ్చే భూమి పదివేల ఎకరాలువుంది. ప్రభుత్వము ఈ పదివేల ఎకరాలూ వ్యవసాయముక్రిందకు మార్చే ప్రణాళిక ఒకటి తయారుచేస్తే - అధికారులోత్పత్తికి సహకరిస్తుందని, ఇదివరలో మద్రాసు ప్రభుత్వ అధికారులు-భూమిని పరీక్షించారు.

మొదట తూర్పుపాకీస్థానం నుండి వచ్చిన పదివేలమంది కొండకీకులు కుటుంబములకు వసతులు ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వము అంచనాలు వేసింది. అయితే తూర్పుకొండకీకులు ఇక్కడకు రానున్నారుట. మద్రాసుప్రభుత్వ అధికారులు తోజంగిలోయను వ్యవసాయముక్రిందకు తీసుకువస్తే లాభిస్తుందని అనుకున్నారు.

ఎవరికీ తెలియకుండా ఎందుకో మద్రాసు ప్రభుత్వము అభిప్రాయమును మార్చుకుంది.

ఆ మధ్య వ్యవసాయ శాఖామంత్రి ఈ జిల్లాలో పర్యటించినప్పుడు ఈ విషయమును ఆంధ్రపత్రిక విలేఖరి ప్రశ్నిస్తే-ఆ విషయము తమకు తెలియదన్నారు. ఆంధ్రపత్రిక విలేఖరి చే ఒక చిత్తుగుసాయిదా తయారుచేసి తమకిస్తే ఆ విషయం ఆలోచిస్తామన్నారు. ఈ విషయం జరిగి కొన్ని నెలలయింది. విషయమునూ మాత్రము ప్రభుత్వము ఆలోచిస్తున్నట్లు లేదు.

విశాఖజిల్లా ఆనలే దుస్థితిలో వున్న జిల్లా. 1942-వ సంవత్సరమునుంచి క్షామములు వస్తూనేవున్నాయి. వానలు కురవటము లేదు. ఇదివరకు కాస్తో కూస్తో పండుతూన్న భూములు కూడా పండటములేదు.

బర్మా కొండకీకులు జిల్లాలో వసతులు ఏర్పాటు చేసుకున్నారు ప్రభుత్వము తోజంగిలోయలో వ్యవసాయ ప్రణాళిక ఒకటి అమలు జరిపితే జిల్లాలో క్షామపరిస్థితులు కొంతకుదుటపడతాయి.

నిజానికి చింతపల్లి తాలూకాలో-పట్టు పరిశ్రమను పెంపొందించుటకు ఒక కేంద్రమును ప్రభుత్వము ఏర్పాటు చేసి నడుపుతోంది ఈ తాలూకా అంతా పిరిభూమి అవటంవల్ల శీతోష్ణ పరిస్థితి చెంగుసొరు లాంటి ప్రదేశములో పంజేపంటలన్నీ పండుతాయి. కేంద్రప్రభుత్వము తరపున తోజంగిలోయ భూములను - పరీక్షచేసిన అధికారి ఆర్. ఆర్. దివాకరుగారు ఒక నెలలోజులలో రెండు మరణాగళ్లను ఉపయోగించి దున్నించవచ్చును అని అభిప్రాయపడ్డారు నీటివసతులు కావలసినంత పంటకు వీరు సరఫరాచేసేందుకు వున్నాయి. జిల్లా శాసనసభ్యులు ప్రభుత్వమును బలవంతపెట్టితే - ప్రభుత్వము - తోజంగిలోయ వ్యవసాయ ప్రణాళికలను అమలు జరుపవచ్చును అని ప్రజలు ఆశిస్తున్నారు ప్రభుత్వము తలపెట్టిన ప్రణాళికలు అటువుంచి-నడుపుతూన్న ప్రజాఉపయోగ కార్యక్రమములను కూడా-లంకణములు చేయిస్తూంది ఇలా లంకణములు చేస్తూన్న కార్యక్రమము-విశాఖపట్టణము పాలసప్లయి కేంద్రము ఈ కేంద్రము కేవలమూ పాలసప్లయి చేయటమేకాకుండా పశుసంపద వృద్ధిచేసే అభిప్రాయముతో మద్రాసు ప్రభుత్వము మొదట మిలిటరీవారివద్దనుంచి తీసుకున్నారు. జేశములో ఎక్కువ పాలు ఇచ్చే గమిడి గేదెలను తీసుకువచ్చి-జిల్లాలో అసంపద పెంపొందించే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనితోపాటు కోళ్ళపరిశ్రమ కూడా వుంది నవీన పద్ధతులమీద పాలను శుభ్రపరిచేయంత్రము ఒకటి స్థాపించారు. ఈకేంద్రమునకు కావలసిన ధూపవతి 200 ఎకరాలు-వున్న గేదెలకు మేతి ఎక్కడనుంచో తెప్పించవలసి వస్తోంది. పుష్టిని చ్చే గడ్డి అనేకరకాలు - ప్రభుత్వము ఈ కేంద్రములో ఉత్పత్తి చేస్తోంది. 200 ఎకరాలూ యియ్యవలసిందని జిల్లాకలెక్టరుగారు సిఫార్సు చేసి చాలాకాలముయింది. కలెక్టరుగారి సిఫార్సును - కాయితాలు పెట్టుకు వే బాబురాయిపిట్టలగూళ్ళలో వున్నాయట ప్రభుత్వము సిఫార్సు ఆమోదించినా-డబ్బు సుట్టుకు యియ్యలేదట ఈమధ్య ఈ కేంద్రములో బహుశః గడ్డిలేని కారణమువల్లను-కొన్ని దున్నలనూ-మేతలేని కారణము వల్ల కొన్ని కోళ్ళనూ అమ్మివేశారు. కేంద్రమంతా నిరాహారంగానే వుంది.

కేంద్రమును నడుపుతూన్న అధికారులను-ప్రతికావిలేఖరులతో-అట్టే ప్రసంగించవద్దనీ వార్తలు తెలియనీయ చేయవద్దనీ ఉత్తరువులు జారీచేశారనీ భయంగా చెప్తూన్నారు.

సుమారు నెలరోజులక్రిందట తింతులు పంపు విశాఖజిల్లాలో ఆహారపరిస్థితులు ఎలావున్నాయో — సమగ్రంగా తెలియచేస్తూ - క్షామపరిస్థితులను ఎదుర్కొనే ఉపాయములనూ కార్యక్రమములనూ — తెలియచేయమని మద్రాసు ప్రభుత్వము కలక్టరుగారిని అడిగారు జిల్లాకలక్టరుగారు - కొన్ని చిన్న ప్రణాళికలను అమలు చేసేందుకు సుమారు 25 లక్షల రూపాయిలు అడిగారు

ఇంతవరకూ తింతీపంపి తెలుసుకున్న క్షామపరిస్థితులను ఎదుర్కుకు నేందుకు జిల్లాకలక్టరుగారి రిపోర్టు విషయం మళ్ళీ కలక్టరుగారికి ప్రభుత్వం తెలియచెయ్యలేదు.

కాళహస్తి ఫ్యాక్టరీ

డిసెంబరునుంచి మూసివేయబడే సూచన

కాళహస్తి, నవంబరు 13: ఇక్కడి బీడి ఫ్యాక్టరీ ప్రాపయిటరు కోసేటి శ్రీరాములుగారు, తన సిబ్బందిలోని మొత్తం 11 మంది ఒక్కసారిగా రాజీనామా యిచ్చినందున, డిసెంబరు 1 వ తేదీనుంచీ, ఫ్యాక్టరీ మూసివేయ సంకల్పించినట్లు అనంతపురం లేబరు కమీషనరుకు, తదితరజిల్లా ఉద్యోగులకు తెలియపరిచారు. స్వ. వి.

నగరంలో నెహ్రూ జన్మదినోత్సవసభ

మద్రాసు, నవంబరు 15. తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షులు డా॥ పి సుబ్బరాయన్ గారు తమిళ కాంగ్రెసు అధ్యక్షుల నిన్నపాయంత్రం రాయపేట కాంగ్రెసుభవన స్థలాల్లో నెహ్రూ జన్మదినోత్సవ బహిరంగసభలో మాట్లాడుతూ అతను త్యాగమూర్తి అనీ, స్వాతంత్ర ప్రదాత అనీ, గాంధీకి తగిన వారసుడనీ అన్నారు. ప్రపంచంలోని పెద్దరాజ్యాలు ముందువారిని విమర్శించిన వారి గొప్పతనాన్ని గ్రహించి దౌర్జన్యం ద్వారా గాక అహింస ద్వారా నే శాంతిస్థాపనకు మార్గమని గ్రహించారన్నారు. కులతత్వాలకు, మత తత్వాలకు ఆయన బద్ధవిరోధి అనీ అందువల్ల మత కులదారాలైన ముస్లింలీగు, క్రిమినీలు పార్టీలను రద్దుచెయ్యాలనీ కోరారు. ఎం. రాధాకృష్ణ పిళ్లెగారు అధ్యక్షత వహించారు.

శ్రీమతి పరస్వతి పాండురంగంగారు నెహ్రూ మద్రాసుకు నీటివసతి కోసం కృష్ణా-పెన్నాలకు అంగీకరిస్తారని ఆశిస్తున్నామన్నారు.

మేయరు వెంకల్వరాయన్ గారు మాట్లాడుతూ పంచవర్ష ప్రణాళికకు నెహ్రూ జనకుడనీ, దానిని అమలు చెయ్యడానికి అంతా తోడ్పడాలనీ కోరారు.

శ్రీమతి ఆవంతి వాయికి అభినందనాలతో సభ ముగిసింది

చెంగంపిల్ల ఎన్నిక పిటిషన్‌పై విచారణ

మదరాసు, నవంబరు 15: పొన్నేరి నియోజక వర్గంనుండి శ్రీ ఎ. వంకటపిళ్లెఎన్నిక చెల్లదని శ్రీయం పి.లక్ష్మణ పిళ్లై పెట్టుకున్న పిటిషన్ సందర్భమున ఎన్నిక ట్రిబ్యునల్ ఇవ్వాళ ఒక ప్రాథమికాంశము కొంతమంది పార్టీలుగ చేర్చకపోవుటగురించి తీర్పు ఇచ్చింది.

పిటిషనర్ మొదట్లో నామినేషనులు దాఖలుచేసి పోటీనుండి విరమించుకున్న ఇద్దరిని ప్రతివాదులుగ చేర్చలేదు. దీనిని ఒక ఆక్షేపణగ చూపించి నప్పుడు "అతి జాగ్రత్తకోసం" వారిద్దరిని కూడ పార్టీలుగ చేర్చించవలసిందని పిటిషనర్ అర్జీ పెట్టుకున్నాడు.

ఆ ఇద్దర్ని కూడ పార్టీలుగ చేర్చి వుండవలసిందని వారిని లాంఛనంగ చేర్చినంతమాత్రమున పిటిషన్ లో ఏమీమార్పువుండదని చెప్పి వారిని కూడ పార్టీలుగ చేర్చుటకు ట్రిబ్యునల్ అనుమతి ఇచ్చింది. దరిమిలా విచారణ నిమిత్తం కేసు నవంబరు 24 తేదీకి వాయిదా వేయబడింది.

రంగులు రవాణా చార్జీలు

మదరాసు నవంబరు 14: రంగులు రవాణాకు యిపుడు కలకత్తా నుండి బొంబాయికి పంపబడే సరుకుకు ఏ రేటును తీసుకొంటున్నారో అదే రేటును బొంబాయినుండి కలకత్తాకు పంపే వాటికి కూడా రైల్వేలు భార్జీ చేయాలని రైల్వే రేట్సు ట్రిబ్యునల్ ఉత్తరవు చేసింది. బొంబాయినుండి కలకత్తాకు పంపే రంగుల రవాణా రేట్లకును, కలకత్తా నుండి బొంబాయికి గల రేట్లకును యిపుడు తేడా యున్నది. అటితేడా యికమీద యుండరాదని ట్రిబ్యునల్ ఉత్తరవు చేసియున్నది.

వక్తృత్వ పోటీలు

ప్రతి వత్సరం జరిగే వై. యం బి ఏ. వక్తృత్వ పోటీలు తెలుగు తమిళము, ఆంగ్లము, హిందీ భాషలలో యీ నెలలో జరుపనెంచబడియున్నవి. తమిళ పోటీ నవంబరు 24 ఆంగ్ల భాషలో పోటీ నవంబరు 26 తెలుగు, పోటీ నవంబరు 27, హిందీపోటీ నవంబరు 28 వ తేదీలందు ప్రతిరోజు సా. 5 గం గోఖలేహాలులో జరుగగలవు. పోటీలలో పాల్గొనదలచేవారు కనీసం ఒకరోజు ముందైనా వై. యం. బి.ఏ. అసిస్టెంటు కార్యదర్శికి దరఖాస్తు అందజేయాలి

తెనాలితాలూకా రాజకీయ బాధితుల సహాయసభ 24-తేదీ సాయంత్రం తెనాలి కాంగ్రెసు కార్యాలయంలో జరుగునని, కన్వీనరు ఎస్. సత్యనారాయణగారు తెలుపుతున్నారు.

మోటారు పరిశ్రమకు ప్రభుత్వ రక్షణ

వర్తకులతో టారిఫ్ బోర్డు సభ్యుని చర్చలు

మదరాసు, నవంబరు 14. మోటారు, మోటారు పరికరముల వర్తకుల సంఘం యివ్వాళ టారిఫ్ కమిషన్ సభ్యుడు డా॥ ఎస్. వి. వారాయణస్వామినాయుడుగారిని కలుసుకొని మోటారు పరిశ్రమకు రక్షణకల్పించాలని కోరి ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

విపరీతమైన దిగుమతి పన్నును విధించో, లేక లూర్తిగ దిగుమతులను నిషేధించో రక్షణ యివ్వాలనికూడా సంఘం విజ్ఞప్తిలో సూచించింది.

బస్సులకన్న లారీలను యెక్కువగ తయారుచేయుటకు యెక్కువ ప్రాధాన్యం యివ్వాలని కూడ సంఘం అభిప్రాయపడింది.

సంఘ అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. సంతానం, ఉపాధ్యక్షుడు హరిహరన్ టారిఫ్ కమిషన్ సభ్యులను కలుసుకొని విజ్ఞప్తిని సమర్పించి మోటారుపరిశ్రమకు సంబంధించిన విషయాలను చర్చించి విజ్ఞప్తిని సమర్పించారు

విజ్ఞప్తిలో వారింకా ఇల్లా తెలియజేశారు. మోటార్లను తయారు చేయుటకు ముందు మోటారు పరికరములు వుత్పత్తిని ప్రభుత్వం ప్రోత్సహించాలి. అదీగాక మోటారు విభాగములను తెప్పించి కూర్చే పరిశ్రమకు ప్రభుత్వం తోడ్పడం చేయాలి. దేశంలోకి దిగుమతి అయ్యే అన్ని మోటారు కార్లు స్థానికముగ కూర్చబడాలనే నియమం అమల్లో వుండవచ్చును. మోటారు పరికరముల వుత్పత్తికి అవసరమగు ముడిపదార్థుల లభ్యం గురించి పరిశీలన జరిపించాలి. ఈ గోధుమల నియమం తెప్పించి కూర్చే పరిశ్రమకు ప్రభుత్వం తోడ్పడం చేయాలి. దేశంలోకి దిగుమతి అయ్యే అన్ని మోటారు కార్లు స్థానికముగ కూర్చబడాలనే నియమం అమల్లో వుండవచ్చును. మోటారు పరికరముల వుత్పత్తికి అవసరమగు ముడిపదార్థుల లభ్యం గురించి పరిశీలన జరిపించాలి. ఈ సందర్భంలో 1950 లో ఆటోమొబైల్ ప్రవీణుల సంఘంవారు జరిపిన పరిశీలన కొంతవరకు ఉపయోగించవచ్చునని అనుకుంటున్నాము. ఈ సంవత్సరారంభమునకు దేశంలో సుమారు 8 లక్షల మోటారు వాహనములున్నాయి. అందు 20 వేల మోటారు సైకిళ్లు, 1 లక్ష 40 వేల ప్రయాణం చేసే కార్లు, 30 వేల బస్సులు, 90 వేల లారీలు వుంటాయి. 1952 లో ధరలు పెరుగుటవలన, సుంకము ఎక్కువ అవుటవలన దిగుమతులు చాల తక్కువగ వుంటాయి. ప్రజలజీవనప్రమాణం పెరిగినకొద్దీ కారుకన్న సరుకులను చేరవేసే కార్లవుత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వటం అవసరం.

మనదేశంలో రోడ్డురవాణా అభివృద్ధికి మంచి అవకాశాలు వున్నాయి. 1951-52 సంవత్సరాల అంకెలుచూపిన మోటార్లు పరికరముల దిగుమతి ఎక్కువ అవటం తెలుస్తుంది. కనుక మోటార్ల వుత్పత్తికి ప్రయత్నించేముందు పరికరముల వుత్పత్తికి పూనుకోవటం అవసరం. మనదేశంలో విడిపరికరాలకు గిరాకీ ఎక్కువగవుంది. వుత్పత్తిని ఎక్కువచేయుటకు మంచి అవకాశాలున్నాయి.

దేశప్రయోజనం దృష్ట్యా చూస్తే పాసింజరు కార్లకన్న లారీల వుత్పత్తికి ప్రాధాన్యమును ప్రభుత్వం ఇవ్వగలదని ఆశిస్తున్నాం."

నౌకా కంపెనీలకు ప్రోత్సాహం

న్యూఢిల్లీ, నవంబరు 14: నౌకా వ్యాపార కంపెనీలకు ప్రభుత్వం ఈ యిబ్బందుల్లో యెంతో సహాయం చేసిందనీ, ఈ సహాయం ఫలితంగా 1947 లో 1 5 లక్షల టన్నులు మాత్రమే వున్న భారతీయ నౌకా వ్యాపార బలం ఇప్పుడు 4 2 లక్షల టన్నులకు పెరిగిందనీ, రైల్వే, రవాణాశాఖా మంత్రి శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రిగారు పార్లమెంటులో ఈవేళ వి. పి. నాయర్ గారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇండియా కోస్తా వ్యాపారంలో నూటికి 90 పాళ్లు స్వదేశీనౌకలే నిర్వహిస్తున్నాయి. విదేశీ వ్యాపారంలో గూడా కొంతభాగం మనవౌకల మీదుగానే జరుగుతోంది.

నౌకా వ్యాపార కంపెనీలకు ప్రభుత్వం చేసిన సహాయం ఎట్టిదనగా.— ఒకటి, షిప్పింగు కార్పొరేషన్‌ను యేర్పాటుచేయటం. రెండు, విదేశీ నౌకా వ్యాపార సమావేశాలలో భారతీయ నౌకా వ్యాపార కంపెనీలకు ప్రవేశంకలిగేటట్లు చేయటం. మూడు నౌకా వ్యాపార కంపెనీలకు తక్కువ వడ్డీలకు అప్పులు ఇవ్వటం. వాలుగు, విశాఖపట్నంలో నౌకా నిర్మాణానికి ఏర్పాట్లు చేయటం. అయిదు, విదేశాలలో నౌకలు కొనుక్కొనేనిమిత్తం నౌకాకంపెనీలకు కావలసిన విదేశీ ద్రవ్యం సమకూర్చడం. ఆరు, వ్యాపార నౌకాదళాల అభివృద్ధినిమిత్తం పంచవర్ష ప్రణాళికలో 15 కోట్ల రూ. లను ప్రత్యేకించడం.

యుద్ధకాలంలో బ్రిటిష్ ప్రభుత్వం భారతీయ నౌకలను స్వాధీనపరుచుకున్నందుకు పరిహారంగా బ్రిటిషు ప్రభుత్వం 5 కోట్ల 90 లక్షల రూ.లను భారతప్రభుత్వానికి చెల్లించినట్లు అధికారికత్యా ప్రకటించినట్లు తెలియవచ్చింది

19 వ తేదీన అనకాపల్లి చైర్మన్ ఎన్నిక

అనకాపల్లి, నవంబరు 14: స్థానిక పురపాలక సంఘ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుల యెన్నిక డిప్టీ కలెక్టరు అధ్యక్షతన ఈ నెల 19 వ తేదీన జరుగుతుంది.

వస్త్రపరిశ్రమ విచారణ

ప్రత్యేక కమిటీ నియామకం

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 14. వస్త్రపరిశ్రమనుగురించి సమగ్రంగా దర్యాప్తు జరపడానికి ప్రభుత్వం విశేషాధికారాలతో కూడిన ఒక కమిటీని నియమించడానికి నిశ్చయించివున్న విషయం పాఠకులు ఎరిగిందే. ఈ కమిటీకి అధ్యక్షుడు నియామకం నిశ్చయానంద కవంగారు అధ్యక్షులుగా నియమించబడతారని లాబీవర్గాలవల్ల తెలుస్తున్నది. మిల్లులు తోడతులను ఉత్పత్తి చేయకూడదని నిషేధించడానికి ప్రభుత్వం నిశ్చయించిందనే వార్త నిరాధారమైనదని తెలుస్తున్నది.

పోతే, ఆహారధాన్యం విషయంలో ప్రభుత్వం చేయబోయే నిర్ణయాలు ఈ క్రిందటిరోజు వుండవచ్చునని లాబీవర్గాలవారు చెబుతున్నారు.

జొన్నలమీద కంట్రోల్సు అన్నీ తక్షణమే తొలగించబడతాయి.

ప్రస్తుతం బియ్యంమీదవున్న కంట్రోల్సును యింతలో తొలగించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వున్నట్టు కనపడదు. ఇక గోధుమల విషయం వచ్చే మహాసులలో పంట పంత్పత్తి ఉత్తమముగా వుంటే, కంట్రోల్సు తొలగించబడతాయి

పోతే, ఆహారధాన్యాలను ఒకమండలంలో ఒక ప్రాంతంనుంచి యింకో ప్రాంతానికి యథేచ్ఛగా రవాణా చేసుకోవచ్చును. కాని ఒక మండలంనుంచి యింకో మండలానికి ధాన్యాన్ని రవాణాచేసే సందర్భంలో మాత్రం కొన్ని కంట్రోల్సుకు లోబడవలసివుంటుంది భారతప్రభుత్వం గోధుమధరను మణుకు 1 కి రూ 17-8-0 కు తగ్గించడానికి నిశ్చయించిందనే వార్త ధ్రువపడలేదు.

కాంగ్రెస్ ప్రతినిధులు

వరంగల్లునుంచి 12 మంది పోటీలేకుండా ఎన్నిక

వరంగల్లు, నవంబరు 14 వరంగల్లు జిల్లానుంచి ఎన్నుకోవలసిన 16 మంది కాంగ్రెసు ప్రతినిధులపైకి 12 మంది పోటీలేకుండా ఎన్నికైనట్లు ఇవాళ ఇక్కడి అధికార రీత్యా వెల్లడింపబడింది. బొమ్మకంటి సత్యనారాయణ, హయగ్రీవాచారి, యం. యస్. రాజలింగంగార్లు ఇందులో ఉన్నారు మిగిలిన నాలుగు స్థానాలకూ (ఖమ్మం, ములుగు, భద్రాత్తగూడెం, వేమ్సూరు) 16 వ తేదీపాడు ఎన్నికలు జరుగుతాయి.

వరంగల్లు మునిసిపాలిటీ అధ్యక్షుడు ఉపాధ్యక్షులనూ, పార్టీ విప్పనూ ఎకగ్రీవంగా ఎన్నుకోవడానికి యం. యస్. రాజలింగంగారు (యం. యల్. ఏ.) చాలా ప్రయత్నిస్తున్నారు. ఈ పురపాలక సంఘపు ప్రప్రథమ సమావేశం ఈనెల 30 వ తేదీ వాడు జరుగుతుంది. ఈ పురపాలక సంఘానికి అనధికార సభ్యులుగా కాలేటి రామేశ్వరరావు, యాదగిరి అబ్దుల్లా బందిఅలీ, కనకరత్నమ్మగార్లు ప్రభుత్వం వారు నామినేటు చేశారు. (స్వ. వి.)

కాయకష్టంలోని ఘనతను గ్రహించండి

గ్రామీణులకు హైద్రాబాదు ముఖ్యమంత్రి ఉద్బోధ

హైద్రాబాదు, నవంబరు 14. కాస్త మనసు పెట్టి కాయకష్టంలోని ఘనతను గ్రహించండనీ, స్వయంకృషివల్ల నే గ్రామాభివృద్ధిని సాధించడానికి ప్రయత్నించండనీ, ప్రభుత్వంవారే, ప్రజా సామ్యాన సహకారంలేకుండా, ఆపని చూచుకోవలెనంటే చాలా కాలం పడుతుందనీ హైదరాబాదు ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు ఇవాళ గ్రామీ